సమావేశము - IV
వాల్యూము - III
నెం. 4

వెల : రూ. 19-00
30 మార్చి, 2016
బుధవారం,
(శక సం. 1937,
చైత్రం - 10)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

### <u>విషయ సూచిక</u>

I. సభా కార్యక్రమం ప్రకటన ... 1

II. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు : ... 1

అ) 2015 సంవత్సరానికి రాబడుల రంగానికి సంబంధించిన నివేదిక సమర్పణ.

ఆ) 2015 సంవత్సరానికి స్థానిక సంస్థలకు సంబంధించిన నివేదిక సమర్పణ.

ఇ) 2015 సంవత్సరానికి ఆర్థిక రంగ నివేదిక సమర్పణ.

ఈ) 2015 సంవత్సరానికి సాధారణ మరియు సామాజిక రంగాల నివేదిక సమర్పణ.

ఉ) 2015 సంవత్సరానికి ప్రభుత్వ రంగ సంస్థల నివేదిక సమర్పణ.

ఊ) 2015 సంవత్సరానికి రాష్ట్ర ఆర్థిక వనరుల నివేదిక సమర్పణ.

ఎ) 201415 ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన ఆర్థిక లెక్కల నివేదిక సమర్పణ (2014 ఏప్రిల్ 1 నుండి జూన్ 1 వరకు).

ఏ) 201415 ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన ఆర్థిక లెక్కల నివేదిక సమర్పణ (2014 జూన్ 2 నుండి 2015 మార్చి 31 వరకు).

ఐ) 201415 ద్రవ్య వినిమయ లెక్కలపై నివేదిక సమర్పణ.

III. సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు: ... 2

మార్చి 29, 2016న జరిగిన బిఏసి నివేదిక సమర్పణ.

IV. ప్రభుత్వ బిల్లులు : ... 2

అ) డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు (L.A. Bill No. 3 of 2016)

ఆ) రాజీవ్ గాంధి సాంకేతిక విజ్ఞాన విశ్వ విద్యాలయ (సవరణ) బిల్లు (L.A. Bill No.4 of 2016)

ఇ) తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు (L.A. Bill No. 5 of 2016)

ఈ) తెలంగాణ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతలు తొలగింపు (సవరణ) బిల్లు (L.A. Bill No.6 of 2016)

ఉ) తెలంగాణ ద్రవ్య వినిమయ (సం.1) బిల్లు (L.A. Bill No.7 of 2016)

ఊ) తెలంగాణ ద్రవ్య వినిమయ (సం.2) బిల్లు (L.A.Bill No.8 of 2016)

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము - పద్నాల్గవ రోజు)

## బుధవారం, మార్చి 30, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I.ANNOUNCEMENT

MR. CHIAIRMAN: I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 29th March, 2016:

1. Dr. B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016 (L.A. Bill No. 3 of 2016).

2. The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016 (L.A. Bill No. 4 of 2016).

3. The Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2016 (L.A. Bill No. 5 of 2016).

4. The Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 (L.A. Bill No. 6 of 2016).

5. The Telangana Appropriation (No.1) Bill, 2016 (L.A. Bill No. 7 of 2016).

6. The Telangana Appropriation (No.2) Bill, 2016 (L.A. Bill No. 8 of 2016)."

The above Bills will be taken up today.

MR. CHAIRMAN: Item No.I - All the papers are deemed to have been laid on the Table:

### II-PAPERS LAID ON THE TABLE

1. A copy of the Report of the Comptroller and Auditor General of India on **Revenue Sector** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India on **Local Bodies** for the year ended 31st March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India on **Economic Sector** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India on **General and Social Sector** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

5. A copy of the Report of the Comptroller and Auditor General of India on **Public Sector Undertakings** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

6. A copy of the Report of the Comptroller and Auditor General of India on **State Finances** for the year ended March, 2015, as required under Article 151 (2) of the Constitution of India.

7. A copy each of the Report of the Comptroller and Auditor General of India on the **Finance Accounts** for the year 2014-15 (1st April to 1st June, 2014) pertaining to Government of Andhra Pradesh, as required under Article 151 (2) of the Constitution of India.

8. A copy each of the Report of the Comptroller and Auditor General of India on the **Finance Accounts** for the year 2014-15 (2nd June, 2014 to 31st March, 2015), as required under Article 151 (2) of the Constitution of India.

9. A copy each of the Report of the Comptroller and Auditor General of India on the **Appropriation Accounts** for the year 2014-15, as required under Article 151 (2) of the Constitution of India.

MR. CHAIRMAN: Item No.II - All the papers are deemed to have been placed on the Table:

**III-PAPERS PLACED ON THE TABLE**

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 29th March, 2016.

MR. CHAIRMAN: Item No.III

**VI. GOVERNMENT BILLS**

**L.A.BILL NO. 3 OF 2016**

SRI KADIYAM SRIHARI: Chairman Sir, I beg to move that:

"That Dr. B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016 (L.A. Bill No. 3 of 2016)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved.

**L.A.BILL NO. 4 OF 2016**

SRI KADIYAM SRIHARI: Chairman Sir, I beg to move that:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016 (L.A. Bill No. 4 of 2016)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Deputy Chief Minister may explain the salient features of the Bills.

(Then both the Bills were mooted for discussions.)

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, Andhra Pradesh Re-organisation Act – 2014 ప్రకారం అప్పటివరకు రూపొందించిన చట్టాలను తెలంగాణ రాష్ట్రానికి adopt చేసుకునే క్రమంలో adoptationతోపాటుగా amendments కూడా చేసుకోవచ్చునేది Actలో చాలా స్పష్టంగా పొందుపరచడం జరిగింది.

ఆ వెసులుబాటును ఉపయోగించుకొని తెలంగాణ ప్రభుత్వం Dr.B.R.Ambedkar Open University Act 1982 కు రెండు సవరణలు చేయడం జరిగింది. గతంలో Dr.B.R.Ambedkar Open University Act 1982 ప్రకారం ఆ యూనివర్సిటీకి ఛాన్స్‌లర్‌గా గవర్నర్ ఉండేవారు. ఇప్పుడు ఆ క్లాజ్‌ను తొలగించి ప్రభుత్వం ఛాన్స్‌లర్‌ని నియమించే అవకాశాన్ని ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. అదేవిధంగా ఇంతకు ముందున్న యాక్ట్ ప్రకారం వైస్ ఛాన్స్‌లర్ నియామకం ఒక సెర్చ్ కమిటీ ద్వారా panel of names ప్రభుత్వానికి వచ్చి, ప్రభుత్వం ద్వారా గవర్నర్‌కి వెళ్లేది. గవర్నర్ గారు వైస్ ఛాన్స్‌లర్‌ని అపాయింట్ చేసేవారు. ప్రస్తుతం చేసిన సవరణ ప్రకారం ఆ అధికారం ప్రభుత్వమే వైస్ ఛాన్స్‌లర్‌ని నియామకం చేసే విధంగా చట్ట సవరణ చేయడం జరిగింది.

ఈ రెండు సవరణలు ఒకవైపు యాక్ట్‌ని అడాప్ట్ చేసుకుంటూనే ఈ రెండు సవరణలు తీసుకురావడం జరిగింది. అదేవిధంగా Rajiv Gandhi University of knowledge Technologies అమెండ్‌మెంట్ బిల్లులో కూడా ఇదే రకమైన రెండు సవరణలు కూడా తీసుకువచ్చాము. రెండు కూడా ఒకే రకమైన సవరణలు. విశ్వవిద్యాలయ యాక్ట్‌ను అడాప్ట్ చేసుకుంటూనే ఈ రెండు సవరణలు ప్రతిపాదించాం. గౌరవ సభ ఆమోదం కొరకు సభ ముందు పెట్టడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టిన The Bill further to amend Dr. B.R. Ambedkar Open University గానీ, Rajiv Gandhi University of Knowledge Technologies Act ఈ బిల్లుల్లో the very purpose of amendment చూసుకుంటే, బిల్లుల అమెండ్‌మెంట్ ప్రవేశపెట్టిన విధానాన్ని గానీ, రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని గానీ మేము ప్రశ్నించడం లేదు. విశ్వ విద్యాలయాల పనితీరు, వాటిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయాల ఆస్తుల పరిరక్షణలో ఏళ్ల తరబడి వస్తున్న అనేక రకాల ఇబ్బందులున్నాయి. అలాగే వాటిలో జరిగే నియామకాల్లో ఎలాంటి నియమ నిబంధనలు పాటించడం లేదని అనుకుంటున్నాము. అలాగే మనకు న్యాక్ అక్రిడిటేషన్ రాదేమో అనేటువంటి పరిస్థితి ఉంది.

మనం ఏ పని చేసినా, రాజ్యాంగానికి అనుబంధంగా, రాజ్యాంగానికి అనుగుణంగా, రాజ్యాంగానికి లోబడి పని చేయాల్సి ఉంటుంది. గవర్నర్ గారు రెండు సభలను ఉద్దేశించి It is my Government అని చదువుతారు. That

is the beauty of democracy and Constitution as well. కాబట్టి గవర్నర్ గారిని ఛాన్స్‌లర్‌గా ఉంచినటువంటి నేపథ్యంలో ఆయనని ఛాన్స్‌లర్‌గా ఉంచుతూనే ప్రక్షాళన గానీ, ఎన్జీవోలను సంప్రదించడం గానీ, విద్యావేత్తలను సంప్రదించడం గానీ, ప్రతిపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవడం గానీ, Executive Council లాంటి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేయవచ్చు. ప్రభుత్వం ఈ అమెండ్‌మెంట్స్ విషయంలో గవర్నర్ గారిని సంప్రదించే ఈ సవరణలు చేస్తున్నామని అన్నప్పటికీ, మనం ఒకవైపు ప్రజలకు జవాబుదారీ. రాజ్యాంగాన్ని రచించినటువంటి డా.బి.ఆర్.అంబేద్కర్ గారి పేరు మీదున్న విశ్వ విద్యాలయం కానివ్వండీ, 21వ శతాబ్దంలో శ్రీ రాజీవ్ గాంధీ గారు అనేక సంస్కరణలు తెచ్చినటువంటి వ్యక్తి పేరు మీద ఉన్నటువంటి Rajiv Gandhi University of Knowledge Technologies అయినప్పటికీ, ప్రభుత్వ conceptని, ప్రక్షాళన నేపథ్యాన్ని, విశ్వవిద్యాలయాలని అభివృద్ధి చేయాలనే సదుద్దేశాన్ని మేము ఆహ్వానిస్తున్నాము. కానీ ఇక్కడ మాత్రం ఒక రాజ్యాంగ ప్రతినిధి అయినటువంటి గవర్నర్ గారిని ఛాన్స్‌లర్ పదవి నుండి తీసేసి వికేంద్రీకరించుకుని మేము చేసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది. జడ్జీలను ఏర్పాటు చేస్తారా? ఇంకొరిని చేస్తారా అనేది వేరు. గవర్నర్ గారిని as it is గా ఛాన్స్‌లర్‌గా ఉంచి ఇంకేదైనా చేయాలని మా ఉద్దేశం. దయచేసి ఆ దృష్టితో ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజక వర్గం-మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, Andhra Pradesh Re-organisation Act – 2014 ప్రకారం అమెండ్‌మెంట్ చేసేటువంటి అధికారాలున్నాయి. దానిని మేము ప్రశ్నించడం లేదు. కానీ విశ్వవిద్యాలయాలని అటానమస్ అంటాము.

అయితే ఈ అటానమస్ అనేది ఏదైతే ఉందో గతంలో 1982లో ఈ లెజిస్లేషన్ వచ్చినప్పుడు గానీ, అంతకుముందు విశ్వవిద్యాలయాల యాక్టు వచ్చినప్పుడు the intent of legislation was that the Universities should be kept autonomous. ప్రభుత్వ interference ఎంత తక్కువ ఉంటే అంత బాగుంటుందని ఆ అటానమస్ అనే పదాన్ని ఉపయోగించి గవర్నర్ గారిని ఛాన్స్‌లర్‌గా పెట్టడం జరిగింది. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఒక సెర్చ్ కమిటీలో ప్రభుత్వం తరఫున వైస్ ఛాన్స్‌లర్‌గా నామినీగా సిఫార్సు చేసినటువంటి వ్యక్తుల పేర్లు కూడా ఉండేవి. అంతర్గతంగా ప్రభుత్వ కంట్రోల్ కూడా కొంతవరకు ఉండేడిది. Autonomy of the educational institutions కి ఛాన్స్‌లర్‌గా గవర్నర్ గారు ఉండేది. ఇప్పుడు దానిని మార్చేసి ప్రభుత్వమే ఛాన్స్‌లర్‌ని నియమించేటువంటి ఏదైతే విధానాన్ని తీసుకువస్తున్నారో దానిని It is nothing, but interference of the Government in the University affairs అనేదిగా భావిస్తున్నాను. కాబట్టి, ప్రభుత్వం తీసుకువస్తున్నటువంటి ఈ రెండు అమెండ్‌మెంట్స్‌ని నేను నా పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నాను. దీనిని మరొక్కసారి పునరాలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI (ASSEMBLY CONSTITUENCY): Thank you, Sir. Sir, at the time when the agitation for separate Telangana State was at peak, this Bill was brought in the Andhra Pradesh Assembly by the then Chief Minister, Sri N. Kiran Kumar Reddy. Our party opposed at that time also. Now, this amendment is to be carried out and the Bill has been brought. The Search Committee consists of a nominee of the Governing Council, a nominee of the University Grants Commission and a nominee of the State Government. Sir, I do not know, for what intention the powers were vested with the Governor in this particular issue. Now, the Government has come up with Search Committee, I welcome that move and I support these Bills from my Party side and I hope the Chancellors and Vice Chancellors to these Universities will be appointed as soon as possible and from my party side, I support the Bills.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసన సభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం అడాప్ట్ చేసుకోవడం గానీ, అమెండ్‌మెంట్ చేస్తున్నటువంటి ఈ రెండు బిల్లులను నేను బలపరుస్తున్నాను. గతంలో విశ్వవిద్యాలయాల్లో అవినీతి,

అక్రమాలు ఏవిధంగా జరిగాయో మనకు కళ్లకు కట్టినట్లుగా కనిపించింది. ఉదాహరణకు చూస్తే ఎన్ని నిధుల్ని దుర్వినియోగపరిచారో తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని చూస్తే కనిపిస్తుంది. అటువంటి పరిస్థితుల్లో ఈరోజు ప్రభుత్వం ఈవిధమైనటువంటి అమెండ్‌మెంట్స్ తీసుకురావడం చాలా గొప్ప విషయం. ఇంతకుముందు ఎల్‌ఓపి గారు చెప్పినట్లు గవర్నర్ వ్యవస్థనే మనం వద్దనుకుంటున్న సమయం ఇది. ఇటువంటి సందర్భంలో గవర్నర్‌ని విశ్వవిద్యాలయాల్లో ఛాన్స్‌లర్‌గా నియమించడమనేది గవర్నర్ వ్యవస్థని ఇంకా ముందుకు తీసుకుపోతున్నామా అనేది ఆలోచించాలని నేను కోరుతున్నాను.

ఈరోజు నిష్ణాతులైనటువంటి ఛాన్స్‌లర్‌లను మరియు వైస్ ఛాన్స్‌లర్‌లను పెడితే, ఈ సెర్చ్ కమిటీ ద్వారా ఉన్నత విద్యను నిర్వహిస్తున్నటువంటి యూనివర్సిటీలలో మంచి విద్యను అభ్యసించి మన విద్యార్థులు దేశ, విదేశాలలో ఉద్యోగాలు, ఉపాధి కల్పనలు సాధించుకోవడానికి అవకాశం ఉంటుందనే ఆలోచనతో అమెండ్‌మెంట్ రూపంలో ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్స్‌ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. తప్పకుండా ఈ బిల్స్‌ని ఆమోదించవలసిందిగా మీద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, డా.బి.ఆర్.అంబేద్కర్ గారు అంటే మాకు ఎనలేని గౌరవం. వారు అందించిన రాజ్యాంగం ద్వారానే మేమంతా ఇక్కడ ఉన్నామని చెప్పడంలో సందేహం లేదు. అదేవిధంగా గవర్నర్ గారు అన్నా, గవర్నర్ గారి వ్యవస్థ అన్నా అపూర్వమైన విశ్వాసం, నమ్మకం ఉండే ప్రభుత్వం మాది. ఈ సవరణలు గవర్నర్ గారికి వ్యతిరేకంగానో లేదా గవర్నర్ గారి వ్యవస్థను కించపరచాలనే ఉద్దేశ్యంతోనో చేసినవి కావు. పరిపాలనా సౌలభ్యం కోసం. తెలంగాణ రాష్ట్రంలో 11 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. Health University, Agriculture University, Veternary University ఇంకా ఇతర విశ్వవిద్యాలయాలు కాకుండా Education Department లో 11 విశ్వవిద్యాలయాలున్నాయి. ఈ 11 విశ్వవిద్యాలయాల్లో పరిపాలన కొంత గాడి తప్పుతున్నదని, ప్రభుత్వ నియమ నిబంధనలకు, విశ్వవిద్యాలయాల నియమ నిబంధనలకు లోబడి అక్కడి పరిస్థితులు ఉండడం లేదని భావించిన తరువాత ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అంతే కాకుండా వైస్ ఛాన్స్‌లర్స్ నియామకం ప్రభుత్వమే చేపట్టే విధంగా గుజరాత్ రాష్ట్రంలో కూడా తీసుకోవడం జరిగింది. వాస్తవంగా, Universities Grants Commission అనేది ఒక యాక్టును తయారు చేసింది. Universities Grants Commission తయారు చేసిన యాక్టు, అన్ని యూనివర్సిటీలకు mother Act క్రింద పరిగణిస్తాము. UGC Act క్రింద కొన్నిమో mandatory regulations ఉన్నాయి. కొన్నిమో recommendatory regulations ఉన్నాయి. ఈ వైస్ ఛాన్స్‌లర్ నియామకం అనేది Universities Grants Commission Actలో recommendatory regulations క్రింద ఉన్నది. అంటే, it is not binding on the State Government. The State Government can adopt or can amend. ఆ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా అమెండ్ చేసుకునే యాక్టు కూడా Universities Grants Commissionలో ఉన్నది. దీనిపైన సుప్రీంకోర్టు 2015లో ఒక తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు ప్రకారం Universities Grants Commission Actలో ఏవైతే recommendatory clauses ఉన్నాయో, ఆ recommendatory clauses ని as it is గా రాష్ట్రాలు adopt చేసుకోవాల్సిన అవసరం లేదు.

ఒకవేళ అమెండ్ చేసుకున్నా కూడా దానిని ఛాలెంజ్ చేయాల్సిన అవసరం లేదు. అవి invalid కావనేది కూడా సుప్రీంకోర్టు 2015లో తమిళనాడు ప్రభుత్వం కోర్టుకు వెళ్లినప్పుడు ఒక తీర్పు ఇచ్చింది. మా ప్రయత్నం అంతా కూడా విశ్వవిద్యాలయాలను పరిపుష్టం చేయాలని. విశ్వవిద్యాలయంలో విద్యా ప్రమాణాలను పెంచాలని, విశ్వవిద్యాలయాల్లో ఒక academic atmosphere తీసుకురావాలని, పరిశోధనలను పెంపొందించాలనే ఒక మంచి ఆలోచనలతో వెళుతున్నాము. గౌరవ సభ్యులు

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు గవర్నర్ గారిని మొత్తంగా ఛాన్స్‌లర్‌గా తీసేస్తారని చెప్పారు. నిన్న శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతూ, అవసరమైనటువంటి కొన్నింటికి గవర్నర్ గారిని కూడా ఛాన్స్‌లర్‌గా పెడతామని చెప్పారు.

10.20 ఉ. అవసరమనుకుంటే ఒకటో రెండో యూనివర్సిటీలకు గవర్నరు గారిని యూనివర్సిటీ ఛాన్సలర్‌గా పెడతాము. నేను కూడా ఒకరిద్దరు న్యాయమూర్తులను ఇస్తే, వారిని కూడా ఛాన్సలర్‌గా పెట్టుకుంటామని ప్రధాన న్యాయమూర్తిగారిని అడిగాను. ఆ రకంగా ముఖ్యమంత్రిగారు విశ్వవిద్యాలయాలను పరిపుష్టి చేయడానికి, విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిని అపార్థం చేసుకోవద్దని, తప్పు పట్టవద్దని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ, ఈ బిల్లును ఆమోదింపవలసిందిగా సభను కోరుతున్నాను.

**L.A.BILL NO.3 OF 2016**

MR. CHAIRMAN: The question is:

"That Dr B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016 (L.A. Bill No. 3 of 2016)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clause 2, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clause 2 , Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.3 of 2016.

(PAUSE)

The motion is carried and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.3 of 2016.

(INTERRUPTION)

(**walk out** by the Members of Indian National Congress Party)

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

"That Dr B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016 (L.A. Bill No. 3 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That Dr B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016 (L.A. Bill No. 3 of 2016)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A.BILL NO.4 OF 2016**

MR. CHAIRMAN: The question is:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016 (L.A. Bill No. 4 of 2016)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.4 of 2016.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.4 of 2016.

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016 (L.A. Bill No. 4 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016 (L.A. Bill No. 4 of 2016)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## L.A. BILL NO. 5 OF 2016

MR. CHAIRMAN: Now, I request the Minister for Panchayat Raj to move L.A. Bill No. 6 on behalf of the Minister for Legislative Affairs and Marketing.

SRI K. TARAKA RAMA RAO (DEPUTIZING THE MINISTER FOR LEGISLATIVE AFFAIRS AND MARKETING): Chairman Sir, I beg to move that:

"That the Telangana (Agriculture Produce and Livestock) Markets (Amendment) Bill, 2016 (L.A. Bill No. 5 of 2016) (as passed by the Telangana Legislative Assembly)." be considered.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister may explain the salient features of the Bill.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, తమరి ద్వారా సభ్యులందరి దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు, రైతాంగానికి, అన్ని రకాల రైతు నాయకులకు మేలు చేసే ఒక మంచి సదుద్దేశంతో తీసుకువచ్చిన బిల్లు ఇది. ఇప్పటివరకు దేశంలో ఎక్కడా లేని విధంగా, మొట్టమొదటిగా తెలంగాణా రాష్ట్రమంతటా మార్కెట్ కమిటీల ఛైర్మన్ల నియామకంలో రిజర్వేషన్లు అమలు చేయాలనే ఒక చారిత్రాత్మక నిర్ణయం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్నదని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇందులో జనరల్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం యస్సీలకు 15 శాతం, యస్టీలకు 6 శాతం, అదేవిధంగా బలహీన వర్గాలకు 20 శాతం including minorities. అలాగే నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు అప్పటికప్పుడు శాసనసభలో చర్చలో భాగంగా ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తి మేరకు 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ, ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ బిల్లులో భాగంగా జాతీయ వ్యవసాయ మార్కెట్‌తో, మన వ్యవసాయ మార్కెట్‌లను అనుసంధానం చేస్తూ, దానికి ఒక 44 మార్కెట్లను ఎంపిక చేసి, కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. దీనికి కేంద్రప్రభుత్వం కూడా ఆమోదించడం జరిగింది.

ముఖ్యంగా రైతులు ఇతర మార్కెట్లలోని ధరలను పోల్చుకుని, తమ మార్కెట్‌లో మాత్రమే కాకుండా ఈ ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా వారికి ఎక్కడ మంచి గిట్టుబాటు ధర ఉంటే అక్కడే ఆ రైతులు వారి ఉత్పత్తులను అమ్ముకొని, లాభం పొందే విధంగా, అలాగే మధ్యలో ఉండే ఈ దళారీ వ్యవస్థను నిర్మూలించే విధంగా రైతాంగానికి ఎనలేని మేలు చేసేటట్లు ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. అదేరకంగా ఈ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్‌ను అమలు చేయడానికి ఉన్న చట్టంలో చిన్నపాటి మార్పులు చేయడం జరిగింది. ఇప్పటివరకు ఉన్న మార్కెటింగ్ యాక్ట్‌కి ఒక సమగ్ర చట్టంగా రూపొందించడానికి మనకు అవకాశం లభిస్తుందని, ఈ బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మన శాసన మండలిలో కూడా అదేవిధంగా ఆమోదించినట్లయితే మీకు, గౌరవసభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి :అధ్యక్షా, దేశంలో మొట్టమొదటిసారిగా ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్ అనేది తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అమలు చేస్తున్నారు. నిన్న గౌరవ కాంగ్రెస్ శాసనసభ్యుడు సూచన మేరకు మాగ్నాని కమిటీతో గౌరవ ముఖ్యమంత్రిగారు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పడం జరిగింది. దీనిపై మేము ఒక తీర్మానం మీకు సమర్పిస్తూ, ముఖ్యమంత్రిగారిని, రాష్ట్రప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తామని మీకు చెప్పాము. దీనికి సంపూర్ణంగా మద్ధతు తెలుపుతున్నాము. మన సభలో ఒకే ఒక మహిళా శాసన సభ్యురాలు ఉన్నారు, వారికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఆకుల లలిత (శాసన సభ నియోజక వర్గం) : అధ్యక్షా, వ్యవసాయ మార్కెట్ కమిటీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన మన తెలంగాణతొలి ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, we welcome this move by the Government to give 33% reservations to the women. I am told that for the first time, this has happened. I would like to tell the Minister through you Sir that 4% of minorities can also be appointed wherever they

can appoint the minorities. I will really appreciate and I wholeheartedly support the Bill.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును నా తరఫున, పార్టీ తరఫున ముఖ్యంగా ప్రభుత్వానికి 33 శాతం మహిళా రిజర్వేషన్ కల్పించామని ప్రకటించినందుకు మన ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ బిల్లును సపోర్ట్ చేస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం- వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, మొట్టమొదటిసారిగా భారతదేశంలోనే ఒక వినూత్నమైన ఆలోచనతో మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్ కల్పించాలని, అలాగే మహిళలకు కూడా 33 శాతం రిజర్వేషన్ కావాలంటే, వెంటనే దానిని కూడా అంగీకరించిన మా ముఖ్యమంత్రి గారికి, టి.ఆర్.ఎస్. లెజిస్లేచర్ పార్టీ (కౌన్సిల్)కు ధన్యవాదములు తెలియజేస్తూ, మార్కెట్‌లో మన ఉత్పత్తులకు ఎక్కువ ధర కల్పించడానికి ఈ చర్యలు దోహదపడతాయని భావిస్తూ, దీనిని మేమందరం సంపూర్ణంగా సపోర్ట్ చేస్తున్నాము.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసన సభ నియోజక వర్గం): అధ్యక్షా, ఒక మహత్తరమైన బిల్లును ఈ రోజు మన భారతదేశంలో ఎప్పుడూ, ఎవరూ చేయని విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇదే శాసనమండలిలో కూడా చెప్పారు. నేను ఆలోచిస్తున్నది బడుగుబలహీన వర్గాల కొరకే, ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళల కొరకే మేము ఉన్నాము, దాదాపు 80 శాతం ప్రజలు వీరే ఉన్నారు, వాళ్ల కొరకే నా ఆందోళన, వాళ్ల అభ్యున్నతికి ధ్యేయంగా నేను పని చేస్తున్నాని చాలా సార్లు చెప్పారు. ప్రప్రథమంగా ఆ శాఖలన్నీ కూడా వారే పర్యవేక్షిస్తూ, ఎంతో అభివృద్ధి దిశగా తీసుకువస్తున్న సందర్భంలో మార్కెట్ కమిటీలలో ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా ఇవాళ వారు మొదటిసారిగా ఈ బిల్లును తీసుకోవడం నిజంగా మహోత్తరమైన నిర్ణయం తీసుకున్నందుకు నా మద్ధతు తెలియజేస్తున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! آپ کے ذریعہ میں کہنا چاہتا ہوں کہ کل سی ایم صاحب نے جو decision لیا، اس کو میں کانگریس پارٹی کی جانب سے welcome کرتا ہوں کہ مارکٹنگ میں پہلی بار خواتین کو 33% reservation دیا جا رہا ہے۔ پہلے ممبروں میں reservation تھا، لیکن چیرمین کے لئے بھی reservation کا لانا، وہ بھی قابل مبارکباد ہے، میں مبارکباد دیتا ہوں۔ ابھی پنچایت راج منسٹر صاحب نے کہا کہ ایس سی کو 15%، بی سی کو 29% وغیرہ، میں اس کو بھی welcome کرتا ہوں، کیونکہ official roster اب fill ہو چکا ہے، ہر چیز میں 4% ہے، اس میں بھی clarity میں ایک ہی کمی ہے کہ یہاں Muslim reservations 4% کا word نہیں ہے، یعنی ہمارے ہر ایکٹ کے اندر even though Public Service Commission سے لے کر employment میں، political میں even Local Body میں elections میں clarity 4% ہے، اس کے اندر ہم دیں گے بول کر ہے، لیکن 4% clarity بول کر نہیں ہے۔ وہ تھوڑا آپ مدنظر رکھئے کیونکہ بل تو ہم unanimously پاس کر رہے ہیں، آپ پر چھوڑ رہے ہیں کہ 4% reservation آپ اس میں کیسے include کر سکتے، وہ کر دیجئے تو وہ سسٹم میں آ جاتا۔ ہم دیں گے، کریں گے، بولنے سے نہیں ہوتا۔ وہ آ گیا تو روسٹر میں سب کے ساتھ ان کو بھی مل جاتا۔ Thank you.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు (స్థానిక సంస్థలు, కరీంనగర్) : అధ్యక్షా, దేశంలోగానీ, రాష్ట్రంలో గానీ సగభాగం మహిళలు ఉన్నారు. సగభాగం ఉన్న మహిళలను పరిపాలనలో భాగస్వాములు చేయకుండా, అభివృద్ధి సంపూర్ణం కాదనే ఉద్దేశ్యంతో మహిళల శక్తిని, యుక్తిని, సామర్థ్యాన్ని, ప్రతిభను, నైపుణ్యాన్ని వినియోగించుకోని సమాజాలు బాగుపడవనే ఉద్దేశ్యంతోటి, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు చట్టసభలలో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని గతంలో ఇదే శాసనసభలో తీర్మానం చేయడం జరిగింది. ఇప్పుడు మార్కెట్ కమిటీల గురించి ప్రతిపక్షాల సభ్యులు అడుగగానే అప్పటికప్పుడు స్పందించి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ మార్కెట్ కమిటీలలో ప్రవేశ పెట్టడమనేది గొప్ప నిర్ణయంగా భావిస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవసభ్యులందరికీ కూడా ఈ బిల్లుకు మద్ధతు తెలిపినందుకు తమ ద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మైనారిటీల విషయంలో మన గౌరవ సభ్యులు సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, మహమ్మద్ అలి షబ్బీర్ గార్లు అడిగారు. మొత్తంగా మనం చూసినట్లయితే, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బీసీలకు 29 శాతం ఉన్నది. ఆ బీసీలలోనే మైనారిటీలకు 4శాతం కలపడం జరిగింది. ఎందుకంటే ఈ 15 శాతం, 6 శాతం, 29 శాతం కలిపితే 50 శాతం అవుతుంది. కాబట్టి, మన చట్టపరంగా 50 శాతం దాటడానికి వీలు లేదు. కాబట్టి మనం ఈ రకంగా

పొందుపరచుకున్నాము. మరి బీసీలలోనే 4 శాతం మైనారిటీలకు ఇన్‌క్లూడ్ అయి ఉంది కాబట్టి దయచేసి ఏకగ్రీవంగా, చారిత్రాత్మకమైన ఈ బిల్లును ఆమోదించవలసిందిగా మరల ఒకసారి తమ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana (Agriculture Produce and Livestock) Markets (Amendment) Bill, 2016 (L.A. Bill No. 5 of 2016)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 to 11, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 11, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.5 of 2016.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.5 of 2016.

SRI K. TARAKA RAMA RAO (DEPUTIZING THE MINISTER FOR LEGISLATIVE AFFAIRS AND MARKETING): Chairman Sir, I beg to move:

"That the Telangana (Agriculture Produce and Livestock) Markets (Amendment) Bill, 2016 (L.A. Bill No. 5 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana (Agriculture Produce and Livestock) Markets (Amendment) Bill, 2016 (L.A. Bill No. 5 of 2016)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL NO. 6 OF 2016**

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR PANCHAYAT RAJ, INFORMATION TECHNOLOGY AND MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Chairman Sir, I beg to move that:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 (L.A. Bill No. 6 of 2016)" be considered.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister may explain the salient features of the Bill.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వం యొక్క ఆలోచన తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రస్తుతం గౌరవ ప్రజాప్రతినిధులకు సంబంధించిన గౌరవాన్ని పెంచేదిశగా ప్రభుత్వం అన్ని రకాల కార్యక్రమాలు చేస్తోంది. అందులో భాగంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనాన్ని ఇది వరకే ఈ ప్రభుత్వం పెద్ద మొత్తంలో పెంచిన విషయం పెద్దలందరికీ కూడా విదితమే. ప్రస్తుతం గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల సూచన మేరకు అదేవిధంగా మాజీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యుల సూచన మేరకు మరియు ఒకవైపు పెరిగిపోతున్న ధరల పరిస్థితులు గానీ, ప్రస్తుతం వారికి ఉన్న ఇబ్బందుల దృష్ట్యా గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు తెలంగాణా ప్రభుత్వం ఒకమంచి ఆలోచనతో గౌరవ ప్రజాప్రతినిధుల వేతనాలు మరియు అలవెన్స్‌లను కూడా పెంచడానికి ఒక నిర్ణయం తీసుకుంది. దీనిలో మాజీ శాసనసభ్యులు, మాజీ మండలి శాసనసభ్యులకు సంబంధించిన ఒక నిర్ణయం.

అదేరకంగా గౌరవ ముఖ్యమంత్రిగారు అప్పటికప్పుడు అక్కడ ప్రతిపక్షాల నుండి వచ్చిన సూచనను గౌరవిస్తూ, చాలా ఉదారంగా ముందుకు వచ్చి ఈరోజు శాసనసభ్యులకు మరియు శాసనమండలి సభ్యులకు ఏ.సి.డి.పి ని కూడా రూ.3కోట్లకు పెంచడం జరిగింది. దానిలో కూడా గతంలో ఉన్న ఒక నిబంధనను తొలగించి, ఇన్‌ఛార్జ్ మినిస్టర్ అనే నిబంధనను తొలగిస్తూ ఒక నిర్ణయం కూడా తీసుకున్నారు. ఎందుకంటే ప్రతిపక్షాల సూచనలు , నిర్మాణాత్మకమైన సలహాలు తీసుకుని కూర్చిన ఈ బిల్లును శాసనమండలికూడా ఏకగ్రీవంగా ఆమోదించి మనందరం కూడా ఒక మంచి సంకేతాన్ని అందివ్వాలని తమరి ద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ (శాసన సభ నియోజక వర్గం): అధ్యక్షా, పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు పూర్తిగా మద్దతిస్తూ, మంచి సమయంలో మంచి నిర్ణయం తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు. ఈ నూతన రాష్ట్రంలో కొత్త విధానం ప్రవేశ పెట్టడం జరిగింది. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనూ, కాంగ్రెస్ పార్టీ హయాంలోనూ కొంత మేర జరిగింది. కానీ, పార్లమెంటు సాంప్రదాయాన్ని 100 శాతం ఆ శాసన సభ్యునికే, ఆ ఎమ్మెల్సీకే ఇవ్వడం, ప్రతిపక్ష నాయకుడిగా దానిని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు నూతన విధానం తీసుకురావడం జరిగింది. ఎందుకంటే తెలంగాణారాష్ట్రాన్ని తీసుకురావడంలో అందరం కలిసి పోరాడాము కాబట్టి దానిలో మొదటి బహుమతిగా ప్రతిపక్షం అని కాకుండా నియోజకవర్గాల డెవలప్‌మెంట్ ఫండ్‌ను అందరికీ ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఈ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తూ, ఈ బిల్లును పాస్ చేయమని యునానిమస్‌గా సపోర్ చేస్తున్నాము.

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): شکریہ چیرمین صاحب! یہ بل جو ہے میں اپنی پارٹی کی طرف سے خاص طور پر سی ایم جناب چندرا شیکھر راؤ صاحب کا اور جو ہمارے Minister for Legislative Affairs ہیں ان کا اپنی پارٹی کی طرف سے شکریہ ادا کرتا ہوں اس لئے کہ یہ بل ایسے وقت میں لایا گیا کہ آپ نے اس کے لئے کافی کوشش کی تھی، اور ساتھ میں جب تلنگانہ بننے کے بعد آج ریاستی سرکار کے جتنے ملازمین ہیں ان کے لئے اور یہ جو PRCs ہیں، حکومت سب کے welfare کے لئے کام کر رہی ہے، میں خاص طور پر اس تعلق سے حکومت کو مبارکباد بھی دیتا ہوں، آپ ملازمین کے بارے میں سوچ رہے ہیں، سب کے بارے میں سوچ رہے ہیں، آپ Legislators کے بارے میں سوچ رہے ہیں، اور ساتھ میں جس طریقے سے Constituency Development Fund بھی آپ نے ڈبل کیا، ابھی بھی اب کام کے لئے اس کو fully utilize کر سکتے ہیں، پہلے منسٹر صاحب کا بھی ان کاموں میں recommendation تک 50% تھا، لیکن اب ہم fully اپنی constituency میں غریب لوگوں کے جو مسائل ہوتے ہیں اس سے جو چھوٹے موٹے کام ہو سکتے ہیں، وہ کر سکتے ہیں تو اس کے لئے بھی میں حکومت کا بے حد شکریہ ادا کرتا ہوں، اور اس بل کو unanimously pass کرنے کے لئے اپنی پارٹی کی طرف سے پورا support کرتا ہوں۔ شکریہ۔

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజక వర్గం- మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) : అధ్యక్షా, దేశంలో ఎక్కడా లేనటువంటి రీతిలో ఎందుకంటే మొదటినుంచి ముఖ్యమంత్రి గారు తెలంగాణా వచ్చినప్పటి నుండి కూడా ప్రజాప్రతినిధులు ఎవరైతే ఉన్నారో, వారందరూ కూడా అవినీతికి ఆస్కారం లేకుండా స్వచ్ఛందంగా సేవ చేయాలనే సంకల్పంతో వారి జీతభత్యాలు పెంచినట్లయితే తదనుగుణంగా వారు వారి నియోజక వర్గాలను అభివృద్ధి పరచే అవకాశం ఉంటుందని చెబుతూ వస్తున్నారు.

గత సంవత్సరంలో ఉండే పరిస్థితుల దృష్ట్యా, కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇది అనువైన సమయం కాదని చెప్పడం జరిగింది. ఏకగ్రీవంగా ఈ సమయంలో జీతభత్యాలు పెంచమని చెప్పారు. దానికి అణుగుణంగా ముఖ్యమంత్రిగారు జీతభత్యాలు పెంచుతూ సముచిత నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారిని వారి మంత్రివర్గాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

10.40 ఉ.

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజక వర్గం- వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ): గతంలో ఏ ముఖ్యమంత్రీ తీసుకోనటువంటి ఒక మంచి నిర్ణయం నేడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకోవడం చాలా అభినందనీయం. ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించాలంటే వారికి ఎంతో డబ్బు ఖర్చు అవుతుంది. వారికి సరైన వేతనాలు ఉండాలని చెప్పి, ముఖ్యమంత్రిగారు ఒక చక్కటి నిర్ణయం తీసుకున్నారు. కావున ముఖ్యమంత్రిగారికి, బిల్లుప్రవేశ పెట్టిన శ్రీ తారక రామారావుగారికి, గౌరవ మంత్రివర్యులకు ప్రత్యేకమయినటువంటి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇది పెద్దల సభ కాబట్టి, ఎమ్మెల్సీలకు ఒక్క రూపాయి పెంచేటట్లుగా అవకాశం ఉంటే పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావు: అధ్యక్షా, ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారికి Constituency Development Fund కొరకు నేను వారికి మెమొరాండం ఇవ్వడం కూడా జరిగింది. వారు దానికి అంగీకరించి, రూ.3.00 కోట్లకు పెంచడం, మరియు మినిస్టర్ కోటా కూడా లేకుండా చేయడం, వారి magnanimityని

తెలుపుతున్నది. మాకు మూడు జిల్లాల నుండి పనుల కొరకు ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. అందుకు అనుగుణంగా మాకు CDFను పెంచినందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానికసంస్థలు–ఖమ్మం): అధ్యక్షా, ఈ రోజు ప్రజాప్రతినిధులందరినీ గౌరవించిన ముఖ్యమంత్రిగారికి, బిల్లును ప్రవేశపెట్టిన మంత్రిగారికి నా ధన్యవాదాలు. ప్రజలయొక్క సమస్యలను పరిష్కరించడానికి ప్రజాప్రతినిధులకు ఎదురయ్యే ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రిగారు, ఈ రోజు కేవలం శాసన సభ్యులకే కాదు, ఎంపిటిసిలు, సర్పంచ్‌ల వరకు, క్రింది స్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధులందరినీ గౌరవించినటువంటి ముఖ్యమంత్రి ఈ భారతదేశంలో శ్రీ కెసిఆర్‌గారు ఒక్కరే అనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

నియోజకవర్గ అభివృద్ధి నిధుల కేటాయింపు విషయంలో ఈసారి మన రాష్ట్రంలో మొదటిసారిగా మూడు కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. అంతేకాదు, పూర్తిగా వారికే అధికారం కూడా అప్పగించడం జరిగింది. ఈ బిల్లుకు మేము పూర్తిగా మద్దతు తెలుపుతున్నాము.

శ్రీ నారదాసు లక్ష్మణరావు: అధ్యక్షా, కొత్త రాష్ట్రం, కొత్త పరిపాలన, సరికొత్త పంథాలో, ఒక వినూత్నమైన ఆలోచనతో ముందుకుపోతున్నది అనడానికి ఈ బడ్జెటు సమావేశంలో తీసుకున్న అనేక నిర్ణయాలు అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. వాస్తవ పరిస్థితులను గమనించి, పెరుగుతున్న ఖర్చులను, అవసరాలను దృష్టిలో పెట్టుకుని శాసన సభ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు గౌరవప్రదంగా ఉండేవిధంగా జీతాలు పెంచితే బాగుంటుందనే సదుద్దేశ్యంతో, ఈ జీతభత్యాలు పెంచడం, అదే విధంగా మాజీ శాసన సభ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు జీతాలు పెంచడం, మాజీ సభ్యుడు చనిపోతే అతనికి వచ్చే జీతాన్ని అతని భార్యకు వచ్చే విధంగా మార్పు చేయడం ఇవన్నీ ప్రజాప్రతినిధులపట్ల గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉన్న గౌరవానికి నిదర్శనం. ఈ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రివర్యులు శ్రీ తారకరామారావు గారికి హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 (L.A. Bill No. 6 of 2016)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 to 7, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 7, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.6 of 2016.

(PAUSE)

The motion is carried and the Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.6 of 2016.

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR PANCHAYAT RAJ, INFORMATION TECHNOLOGY AND MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Chairman Sir, I beg to move:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 (L.A. Bill No. 6 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 (L.A. Bill No. 6 of 2016)" be passed.

(PAUSE)

The motion is carried and the Bill was passed.

**L.A.BILL NO. 7 OF 2016**

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move that:

"That The Telangana Appropriation (No.1) Bill, 2016 (L.A. Bill No. 7 of 2016)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved.

**L.A.BILL NO. 8 OF 2016**

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move that:

"That The Telangana Appropriation (No.2) Bill, 2016 (L.A. Bill No. 8 of 2016)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister for Finance may explain the salient features of the Bills.

(Then both the Bills were mooted for discussion.)

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్; అధ్యక్షా, 2016-17 బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు, అలాగే ఈ అప్రాప్రియేషన్ బిల్లుమీద మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మేము గతంలో కూడా, అంటే 2014-15, 2015-16 మరియు 2016-17 బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు ఆర్థిక మంత్రిగారికి ఎన్నో మంచి సలహాలు, సూచనలు చేయడం జరిగింది. నా తోటి గౌరవ సభ్యులు కూడా చాలా మంచి సూచనలు చేసారు. కాని ప్రభుత్వం మాత్రం ఎలాంటి మార్పు లేకుండా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు తయారు చేయడం జరిగింది.

మా సలహాలు, అభ్యంతరాలు ఏవీ కూడా ఇందులో incorporate చేయలేదు. దీనిని వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు చేయడం మా బాధ్యత. ప్రభుత్వంలో ఉన్నది మీరు. ఏ విధంగా అమలుచేయడం అన్నది మీరు చూడాలి. గతంలో మేము చెప్పినదే జరిగింది. 2014-15లో రూ.1,16,637 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. చేసిన ఖర్చు మాత్రం రూ.62,306 కోట్లు మాత్రమేనని మీరే మీ బడ్జెట్ బుక్‌లో చెప్పడం జరిగింది. అలాగే 2015-16లో రూ.1,15,689 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. తరువాత మీరు revised budget పెట్టారు. అందులో రూ. 1,62,000 కోట్లు పెట్టారు. మీరు పెట్టిన ఖర్చు రూ.82,000 కోట్లు అని చెప్పారు. అంటే రూ.32,000 కోట్ల వరకు మనం రీచ్ కాలేకపోయాము.

అలాగే ఈ సంవత్సరం 2016-17లో మీరు మళ్లీ రూ.1,30,000 కోట్లు పెడుతున్నారు. ఇది realistic budget కాదు. ఇది వాస్తవానికి చాలా దూరంగా ఉంది. మేము రెండు సంవత్సరాల నుండి చెబుతూ వస్తున్న మాటలు వాస్తవం అవుతూ వచ్చాయి. ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈ సంవత్సరం కూడా ఎక్కువలో ఎక్కువ రూ.1,05,000 కోట్లకు మించి ఉండదు. కేంద్రం నుంచి మనకు ఫండ్స్ అందకపోతే చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా మీరు Non-Planలో రూ.62,785 కోట్లు చూపించారు. ప్లాన్ క్రింద రూ. 67,630 కోట్లు కేటాయించారు. ఎప్పుడైనా ప్లాన్ తక్కువ ఉంటుంది, నాన్‌ప్లాన్ ఎక్కువ ఉంటుంది. గత రెండు సంవత్సరాలలో మీరు కూడా అదే విధంగా చూపించారు. కాని ఈ సంవత్సరంలో మాత్రం మీరు ప్లాన్‌కి ఎక్కువ ఫండ్స్ కేటాయించారు. మీకు రెండు పెద్ద flagship programmes ఉన్నాయి. ఒకటి మిషన్ భగీరథ, రెండవది డబుల్‌బెడ్ రూం ఇళ్లు. మిషన్ భగీరథ కొరకు రూ.40,000 కోట్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లకు కేటాయింపులు ఎక్కడా చూపించడం లేదు. అలా చూపిస్తే, ప్లాన్ బడ్జెట్‌లో రూ.67,000 కోట్లతో సహా, మొత్తం రూ.1,30,000 కోట్లు ప్లాన్ బడ్జెటే అవుతుంది. ప్లాన్‌కు నాన్‌ప్లాన్‌కు ఇంత తేడా భారతదేశ చరిత్రలో ఎక్కడా కూడా లేదు.

మాకు లోన్స్ వస్తాయి అని చెబుతున్నారు. ప్రభుత్వం లోన్లకు కేవలం గ్యారంటీ మాత్రమే ఇస్తుంది. కార్పొరేషనే రీపేమెంటు చేస్తుంది అని చెబుతున్నారు. నేను ఎక్కువ మాట్లాడకుండా కేవలం కొన్ని పాయింట్స్‌కి క్లారిఫికేషన్ మాత్రం ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను. హడ్కో నుండి లోన్ తీసుకుంటామన్నారు. హడ్కో సంస్థవారు 2014-15లో మొత్తం రూ. 21,000 కోట్ల రుణాన్ని, దేశం మొత్తం మీద, for 162 different projects in the country ఇవ్వడం జరిగింది. అయితే వారు రిలీజ్ చేసింది మాత్రం రూ.8,101 కోట్లు మాత్రమే.

అలాగే అర్బన్ ప్రాంతాలకు హడ్కోవారు భారతదేశం మొత్తానికి, for 14 projects, Rs.22,751 కోట్లు మంజూరు

చేయడం జరిగింది. మన రాష్ట్రానికి రూ. 1400 కోట్లు మంజూరు చేసి, అందులో రూ.935 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. హడ్కో మనకు రూ.15,000 కోట్లు అదనంగా మళ్లీ ఇస్తుందా, ఇవ్వదా? గవర్నమెంటు గ్యారంటీ ఇస్తుంది కాబట్టి, హడ్కో కాకపోతే, మరొక బ్యాంకు ఇస్తుంది. మరి పేమెంటు ఎట్లా? ఎందుకంటే ఇది నాన్ రెవెన్యూ. మనం పేదలకు ఇళ్లు కట్టిస్తున్నాము. మనకు ఒక నయాపైసా ఆదాయం రాదు. కార్పొరేషన్ లోన్ మాత్రం తీసుకుంటుంది. కాని తిరిగి చెల్లించడానికి, where is the income? కాబట్టి ప్రతి సంవత్సరం గవర్నమెంటు చెల్లించాలి. ఎంత? Instalment plus interest. రెండూ కలిపి గవర్నమెంటే పే చేయాలి. దానికి మీరుఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. దయచేసి ఇప్పుడన్నా చెప్పండి, లోన్ రీపేమెంటు ఎట్లా చేస్తారు? మూడు గాని, నాలుగు సంవత్సరాల తరువాత గాని లోన్ రీపేమెంటు చెయ్యాల్సిందే. We strongly suspect that the double-bed room housing scheme will remain unimplemented. 2015-16వ సంవత్సరానికి 60,000 ఇళ్లు నిర్మిస్తామని చెప్పినారు కాని, ఎక్కడా కట్టలేదు.

అలాగే మిషన్ భగీరథ కొరకు administrative sanction has been accorded for the works worth Rs.36,976 lakhs. కేటాయింపు చూపించకుండానే, లేదా ఆ కార్పొరేషన్‌కు లోన్ వచ్చినట్లుగా గాని, ఎక్కడా చెప్పకుండా, మీ దగ్గర ఫండ్స్ రానప్పుడు, మీరు administrative sanction ఏ విధంగా ఇచ్చినారు? ఇది బేసిక్ క్వశ్చన్. బ్యాంకు లోన్ అన్నా చూపించండి, లేదా గవర్నమెంటు గ్యారంటీ అన్నా చూపించండి. ఏదీ లేకుండా మీరు రూ.36 కోట్లు చూపించారు.

రీపేమెంటు ఎలా చేస్తారు? వాటర్ మీద మీకు పది శాతం కూడా ఆదాయం వచ్చేది లేదు. నల్లాలు పెట్టి, ఉచితంగా ఇంటింటికి మంచినీరు అందిస్తారు. దాని కరెంటు ఖర్చు కూడా మీరే భరించాలి. మరి ఆ లోన్ రీపేమెంటు ఎలా చేస్తారు? వడ్డీ కూడా కట్టవలసి ఉంటుంది. కార్పొరేషన్ వాళ్లు మాకు రెవెన్యూ లేదు కాబట్టి మేము కట్టలేము అంటారు. దయచేసి ఇవి రెండు చాలా పెద్ద అంశాలు. ఇవి మీ flagship programmes. Double-bed room houses ద్వారా మీకు ఎటువంటి రెవెన్యూ ఉండదు. కార్పొరేషన్ లోన్ తీసుకోవడానికి రెడీకాని, కట్టడానికి కాదు. అలాగే మిషన్ భగీరథ కూడా. లోన్ కార్పొరేషన్ తీసుకుంటుంది కాని, కట్టడానికి వారికి రెవెన్యూ ఉండదు. ఈ రెండిటికీ ప్రభుత్వమే డబ్బులు కట్టాలి. సంవత్సరానికి రూ. 7,000-9,000 కోట్లు ఎక్కడనుంచి తీసుకువచ్చి కడతారు అనేది దయచేసి ఈ సభలో వివరిస్తే బాగుంటుంది.

ఇకపోతే ఎనర్జీ గురించి మాట్లాడుకుంటే, దాదాపు రూ.4,225 కోట్ల సబ్సిడీని ఏడు గంటల విద్యుత్ సరఫరా కొరకు ఇస్తున్నాము. త్వరలో తొమ్మిది గంటలపాటు ఇవ్వబోతున్నారు. చాలా మంచిదే. రైతులు ఎదురుచూస్తున్నారు. కాని ఈ తొమ్మిదిగంటల సరఫరా కొరకు మీరు బడ్జెట్‌లో ఎక్కడా చూపించలేదు. ఎనర్జీ డిపార్ట్‌మెంట్ రూ.2,000కోట్లు సబ్సిడీ రూపంలో కావాలని అడుగుతున్నది. ఇప్పుడు రూ.4,000 కోట్లు ఇస్తున్నారు. అది రూ.6,000 కోట్లకు పెంచవలసి ఉంది.

తొమ్మిది గంటలు నిరంతరంగా కరెంటు రైతులకు అందించాలంటే 200 Sub-Stationsను ఏర్పాటు చేయవలసి ఉంటుంది. 33KV, 132 KV, 400 KV వంటివి కొత్తగా పెట్టవలసి ఉంటుంది. అందుకు రూ.2,250 కోట్లు అవసరమవుతుంది. DISCOM & TRANSCO వారు రూ.9,000 కోట్లు అవసరముంటుందని మీకు ప్రతిపాదనలు పంపారు. కాని మీరు మాత్రం రూ.800 కోట్లు మాత్రమే ప్లాన్‌లో చూపించారు. వారు రూ.9,000 కోట్లు అడుగుతుంటే, మీరు రూ.800 కోట్లు చూపిస్తున్నారు. ఇది ఎలా సాధ్యమవుతుంది ? దయచేసి దీనికి వివరణ ఇవ్వండి. రూ.2,000 కోట్లను ఏలా సర్దుబాటు చేయబోతున్నారు? డిస్కామ్ వారిని adjust చేసుకోమంటారా, లేక మీరు మరేమైనా సపోర్ట్ ఇస్తారా?

11.00 ఉ. Domestic, మరియు commercial వస్తువుల రేట్లను పెంచడమైంది. ఇంకా అవసరాల కోసం తెలంగాణ Electricity Regulatory Commissionకి సబ్మిట్ చేస్తున్నారు. ఇంకా రూ.3,000 కోట్లు FSAలో తెలంగాణాకు రావాలి అంటున్నారు. రూ.2,000 కోట్లు ప్రజల మీద భారం వెయ్యబోతున్నారు, ఇంకా రూ.3,000 కోట్లు ప్రజల మీద భారం వేస్తామంటున్నారు. ట్రాన్స్‌కో & డిస్కంలు వాళ్లు రూ. 4,500 కోట్లు ఎక్కడి నుండి తెస్తారు, ఎక్కడ ఖర్చు పెడతారు మొదలైన వివరాలు తెలపాలి.

వ్యవసాయం చాలా నిర్లక్ష్యానికి గురైంది. ఇది 2014 – 15లో 72.20 లక్షల హెక్టార్లు ఉంటే, 2015–16లో 49.35 లక్షల హెక్టార్లుకు పడిపోయింది. గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి రైస్‌లో –34%, మొక్కజొన్న –30%, వేరే పంట లకి –33%, పంట దిగుబడి తగ్గిపోయింది. 70% తెలంగాణ రైతులు వ్యవసాయం మీద ఆధారపడటం జరుగుతుంది. వీరిని ఏవిధంగా ఆదుకుంటారు? దీనికోసం సబ్సిడీలను పెంచడం, అమెరికా లాంటి దేశాలలో వ్యవసాయం చేసేవారికి 70% సబ్సిడీ ఇస్తుంది. మనం కూడా సబ్సిడీలు ఇచ్చి యువ రైతులకు చైతన్యం కలిగించడం వంటి కార్యక్రమాలు చెయ్యాలి.

ఈనాడు యువత వ్యవసాయానికి పోతే లాభం ఉండటం లేదు మేము దుబాయ్‌కివెళ్లతాం, కూలీలకు వెళతాం అని అంటున్నారు. దాదాపు 20 లక్షల ఎకరాల భూమి వ్యవసాయానికి పనికిరాకుండా పోతుంది. రబీ సీజన్‌లో చూస్తే 10 నుండి 12 లక్షల హెక్టార్లలో పంట పండించవలసి ఉంటే, సోయింగ్ అయ్యింది 6 లక్షల హెక్టార్లు. అంటే 49% తగ్గింది. అంటే మైనస్‌లో ఉంది. నేను సొంతంగా 2 ఎకరాలు భూమిని వ్యవసాయం చేయించేవాడిని, ఇప్పుడు ఆ రెండు ఎకరాలలో నీరు లేక ఎండిపోయింది. కాబట్టి నేను పనివాళ్లకి ఏం ఆదేశాలు ఇచ్చానంటే కనీసం మామిడి చెట్లను అన్నా కాపాడండి, ఇతర హార్టీ కల్చర్‌ను డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కాపాడుకుంటున్నాను. మొత్తంగా రెండు ఎకరాలను వదిలివేసినాను. నాలుగు బోర్లలో మూడు బోర్లు ఎండిపోయాయి. ఒక బోరులో 30 శాతం నీరు మాత్రమే వస్తుంది. భూగర్భజలాలు ఎండిపోవడమే దీనికి కారణం. ఇరిగేషన్‌కి రూ.25,000 కోట్లు, వాటర్‌గ్రిడ్‌కు రూ.40,000 కోట్లు కేటాయించాం.

నేను చెప్పేదేమంటే రూ.17,000 కోట్లలో మనం రూ. 8,500కోట్లు చెల్లించడం జరిగింది. ఇంకా రూ. 8,500కోట్లు మాత్రమే కట్టాలి. ఈ సంవత్సరం రూ.4,225 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. రూ.4,225 కోట్ల మొత్తాన్ని దేనిలోనైనా తగ్గించి, వాటిని మాఫీ క్రింద కడితే ఒక్కసారే రైతులు అప్పుల నుండి బయటపడతారు. ఉదాహరణకు ఒక రైతుకు రూ.25,000ల అప్పు ఉంది. దానిని అతడు 4 దశలలో తీర్చాలి. ఈ నాలుగు సంవత్సరాలలో బ్యాంక్ మరలా అప్పు ఇవ్వదు, ఆ భూమి అమ్ముకొని బిడ్డ పెండ్లి చెయ్యడానికి, చదువులకు ఏవిధంగానూ ఉపయోగుడదు. ఆ రూ.25,000లలో మీరు రూ.12,500 కట్టడం జరిగింది. కాబట్టి ఈ మొత్తం కట్టకపోతే రైతుకు భూమి మీద హక్కు ఉండదు. దయచేసి నేను కోరేది ఏమంటే అప్రాప్రియేషన్ బిల్లులో మొత్తంగా కడితే రైతుకు అప్పుల బాధ తీరిపోతుంది. All dues should be cleared in a single instalment.

ఆరోగ్య విషయంలో ఉస్మానియా హాస్పటల్ గతంలోలా గానే ఉంది. ఇంకా రెండు హైరైజ్ బిల్డింగ్స్ కడతామన్నారు బడ్జెట్‌లో చూపించలేదు. హైరైజ్ బిల్డింగ్స్ కట్టి కొత్త బెడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు? వీటికి ఎంత ఫండ్స్ కేటాయించారు? ఆ బిల్డింగ్స్‌కు ఎప్పుడు ఫౌండేషన్ వేస్తారు? దయచేసి ఆ వివరాలను తెలపండి. మనం అక్షరాస్యతలో 32వ స్థానంలో ఉన్నాము. నేషనల్ లిటరసీ 77% ఉంటే మన రాష్ట్రం 66%లో ఉన్నాం. మీరు కూడా అధికారంలోకి వచ్చి 23 మాసాలు అవుతుంది. లిటరసీ పెరగాలంటే మాటలతో పెరగదు. కొన్ని చోట్ల గదులు, ఫర్నీచర్, బాత్‌రూమ్‌ల సదుపాయాలు లేవు. కొంతమంది ఇంగ్లీష్‌మీడియంకు ప్రాముఖ్యత ఇచ్చి ప్రైవేటు స్కూల్స్‌కు వెళుతున్నారు. మన ప్లాన్డ్ బడ్జెట్‌లో మాత్రం రూ.16,096 కోట్లు పెట్టారు.

ఈ నిధులు అప్పర్‌ప్రైమరీ, ప్రైమరీ, ఇంటర్మీడియట్, యూనివర్సిటీస్ అన్నీ కలిపితే వీటికి ఇవి సరిపోవు. విద్య ముఖ్యమైనది కాబట్టి దీనికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతున్నాను. 2015–16లో ఎస్సీ సంక్షేమానికి 47%, గిరిజనుల సంక్షేమానికి 45%, బీసీ సంక్షేమానికి 78%, మైనారిటీ సంక్షేమానికి 43% దీనిని వచ్చే సంవత్సరానికి బద లాయించడానికి ఒప్పుకోవడం లేదు. కనీసం ఈ బడ్జెట్‌లో అన్నా ఈ సంక్షేమ రంగానికి నిధులు క్యారీ చేసి ఎక్కువ కేటాయించాలని కోరుతున్నాను.

2015-16లో మైనారిటీ రంగానికి రూ.1,100 కోట్లు కేటాయించారు. రిలీజ్ అయిన మొత్తం రూ.610 కోట్లు, ఖర్చు పెట్టింది రూ.410 కోట్లు. ఇంకా రిలీజ్ కావలసినవి రూ.700 కోట్లు, మిగిలినవి రూ.500 కోట్లు. దీనిని వచ్చే సంవత్సరానికి బదిలీ చెయ్యాలని కోరుతున్నాను. ఈ సంవ త్సరం కూడా రూ.1,200ల కోట్లు కేటాయించారు. following schemes have been completely removed for the year 2016-17. తెలంగాణ క్రిస్టియన్స్‌కు రూ.1,20,000 షాదీఖానాకు రూ.15 లక్షలు, ఉర్దూ ఘర్‌కు రూ.71 లక్షలు కేటాయించాం. మొత్తం రూ.1,020 కోట్లు already ఈ బడ్జెట్ నుండి తీసివేసారు. కొత్త పథ కంలో రెసిడెన్షియల్‌కు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు అనుకుంటు న్నాను. షెడ్యూల్డ్ కులాలకు 2014-15లో 6,000ల కుటుంబాలకు లోన్స్ ఇస్తామన్నారు, కానీ 638 కుటుంబా లకు మాత్రమే లోన్స్ ఇవ్వడం జరిగింది. 2016లో 3,334కి పెంచారు. దీనిలో 1,704 కుటుంబాలకు మాత్రమే లోన్స్ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం కేటా యిస్తేనే వాళ్లకు మేలు జరుగుతుంది. దీనిలో కేటాయింపుల ను తగ్గించవద్దు. ట్రైబల్ వెల్ఫేర్‌లో కూడా పరిస్థితి అలానే ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయించే నిధులను తగ్గించవద్దని కోరుతున్నాను.

ఉద్యోగస్థులకు పిఆర్‌సి బకాయిలు రిలీజ్ కాలేదని, దానిలో అసెంబ్లీ ఉద్యోగులు కూడా ఉన్నారు వాళ్లకి రావల సిన పిఆర్‌సి బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం టీచర్స్‌ను రిక్రూట్ చేస్తామని చెప్పారు. 10,000 జాబ్‌లు ఇస్తామని చెప్పారు దానిని కూడా ప్రకటించాలని కోరుతున్నాను. పరిశ్రమలలో నిజాంషుగర్ ఫ్యాక్టరీ, సిర్పూర్ ఫ్యాక్టరీలను ఆంధ్రపాలకులు మూసివేశారని తెలంగాణ ఉద్యమంలో చెప్పారు వాటిని ఇప్పుడు తెరిపించాలని కోరుతున్నాను. ఫైనాన్స్ మినిస్టర్ గారు కొన్ని సూచనలు తీసుకొని వాటిని అమలుచేస్తారని అనుకు న్నాను, కానీ ఏం చెయ్యలేదు. బడ్జెట్ పాస్ కావాలి, జీతాలు రావాలి టెక్నికల్‌గా దీనిని అంగీకరించకున్నా మీరు ప్రవేశ పెట్టిన బడ్జెట్ రియలిస్టిక్ బడ్జెట్ కాదు. రూ.1,05,000 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు కాదు. మీరు గత 2 సంవత్సరాలలో కూడా విఫలం అయ్యారు. మీరు ఇచ్చిన లెక్కలకి మీరు చేరు కోలేరని నా అనుభవంతో చెపుతున్నాను. దీనిని మరొక్కసారి పరిశీలించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసన సభ నియోజక వర్గం): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలి యజేస్తున్నాను. ఈ బడ్జెట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. దీనిని కొంతమంది అనుభవజ్ఞులు పరిశీలించారు. బడ్జెట్ అంటే అంకెలను అటు, ఇటు త్రిప్పి ప్రజలను తికమక పెట్టడం కాదు. దీనిని ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలని చాలా సింపు ల్‌గా చెప్పారు. దీనిని మన ప్రతిపక్షనాయకుడు ప్లాన్, నాన్‌ప్లాన్ బడ్జెట్‌లో చాలా వ్యత్యాసం ఉంది ఒకటి ఎక్కువ ఉంటుంది, ఒకటి తక్కువ ఉంటుందని వారి సంశయం వెలి బుచ్చారు. తప్పులేదు. ఇంతకుముందు ఇలా జరిగేవి, కానీ ఇప్పుడు వ్యత్యాసం కాదు. దానిని దేనికెంత కేటాయించారు అనేది ముఖ్యము. మనసు ఉంటే మార్గముంటుంది అనే సామెత రుజువుచేసే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉందనిచెప్పడా నికి నేను రెండు, మూడు నిదర్శనాలను మీ ముందు ఉంచు తాను. అవి ఏ ప్రభుత్వానికైనా కొన్ని ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లు ఉంటాయి. కానీ మనం కొత్త ప్రభుత్వమైన కొన్నింటిని ఎక్కు వగా తీసుకోవడం జరిగింది. మన ఆర్థిక వనరుల కంటే ఎక్కు వ భారం మన పైన పడుతుందని భయపడకుండా దానిని ప్రజలకు ఏవిధంగా చేర్చాలనే దృష్టిలో ఉంచుకొని వీటిని ప్రవేశపెట్టారు.

11.20 ఉ. గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ – ప్లాన్ మరియు నాన్‌ప్లాన్ కేటాయింపుల్లో చాలా గ్యాప్ ఉంది, ఇది ఎక్కువ ఉంటుంది, అది తక్కువ ఉంటుందనే సంశయాన్ని వారు వ్యక్తం చేశారు, తప్పేమీ లేదు. ఇవన్నీ ఇంతకు ముందు జరిగినవే. ఇక్కడ ఆ గ్యాప్ ముఖ్యం కాదు, ఏరకంగా కేటాయింపులు చేయాలన్న దాన్ని ప్రాథమికంగా దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఈగ్యాప్ గురించి మనం పెద్దగా ఇబ్బంది పడవవలసిన అవసరం లేదనే నిర్ణయానికి వచ్చి ఈ బడ్జెటును రూపొందించారు. అసలు మనసుంటే మార్గం ఉంటుందనే సామెతను రుజువు చేసే పద్ధతిలో ఈ బడ్జెటు ఉందని చెప్పడానికి నేను రెండు, మూడు నిదర్శనాలతో మీముందుకు వస్తాను.

అధ్యక్షా, ఏ ప్రభుత్వానికైనా రెండు, మూడు ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాములు ఉంటాయి. కొత్త రాష్ట్రంగా ఏర్పడినా ఇబ్బంది పడకుండా ధైర్యంతో ఈ ప్రభుత్వం కొన్ని ఎక్కువ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాములను తీసుకొచ్చిన మాట వాస్తవం. మన ఆర్థిక వనరుల కంటె మించిన భారం మనపైన పడుతున్నా భయపడకుండా వాటిని ఏరకంగా మన ప్రజలకు చేర్చాలనే విషయాన్ని ముఖ్యంగా దృష్టిలో పెట్టుకొని ముందుకు పోతున్నారు. యల్‌ఓపి గారు ముఖ్యమైన మూడు ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాముల గురించి ప్రస్తావించారు. అందులో ఒకటి – పవర్ జనరేషన్. పవర్ జనరేషన్‌కి సంబంధించి గత ప్రభుత్వాలు మనకి ఇబ్బందికరమైన పరిస్థితులు కలుగజేసి, మన దగ్గర శాంక్షన్ అయిన ప్లాంట్లను shelve చేసి, వాళ్లకి అనుకూలంగా ఉన్న రీజియన్‌కి తీసుకపోవడం జరిగింది.

ఈ ప్రభుత్వం ముందు వేరే గత్యంతరం లేదు కాబట్టి ఎంత భారమైనా సరే ఈ పవర్ జనరేషన్ చేసుకోవాలని, మనం self-sufficient కావాలనే ఉద్దేశ్యంతో ప్రాథమికంగా, మొదటి ప్రాధాన్యతలో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. అందుకు మనందరమూ మన రాష్ట్ర ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా కొనియాడవలసిన అవసరం ఉంది, సపోర్టు చేయవలసిన అవసరం ఉంది.

రెండు – మిషన్ కాకతీయ. నీళ్లు , నిధులు,నియామకాలతో మొదలైన ఉద్యమ ప్రస్థానాన్ని దృష్టిలో పెట్టుకొని మనం వెంటనే నీటిపై దృష్టి సారించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దానికి సంబంధించి రూ.36975కోట్లకు ఆల్‌రెడీ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. నిధులు ఎక్కడ నుంచి తీసుకొస్తారు, ఆ విషయం ఎక్కడా చూపించలేదని యల్‌ఓపి గారు అన్నారు. టూ బెడ్ రూమ్ ఇళ్ల గురించి కూడా మాట్లాడారు. మనం ప్రతిదీ బడ్జెటు నివేదికలో చూపించాల్సిన అవసరం లేదు. ఏ రకంగా నిధులు సమకూరుస్తామంటే 1. consolidated fund of State నుంచి డ్రా చేస్తాం, 2. contingency liabilities list అని ఒకటి ఉంటుంది ప్రైమరీ డెఫిసిట్స్‌లో. కేటాయింపులు చూపించని వాటికి సంబంధించి కంటిన్‌జెన్సీ లయబిలిటీస్‌లో అప్పుల రూపంలో, బాండ్స్ రూపంలో నిధులు చేకూర్చే బాధ్యత ప్రభుత్వంపై, ఈ శాఖపై ఉంటుంది కాబట్టి దీంట్లో చూపించనంత మాత్రాన అవి రావు అని అనుకోవడం పొరపాటు అవుతుంది. మనం అనుకున్నవన్నీ పూర్తిగా సాధ్యం కాకపోవచ్చు కానీ ప్రయత్నం చేయడమన్నది అవసరం కాబట్టి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నందుకు వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

మూడో విషయానికి వస్తే – అప్పుల భారం గురించి మనం చాలాసార్లు మాట్లాడుకున్నాం. నిన్న మన ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, మన రాష్ట్ర వృద్ధి రేటు కానీ, మన రాష్ట్ర వనరులు కానీ 2019-20 బడ్జెట్ వచ్చే నాటికి నాలుగింతలు పెరిగే అవకాశం ఉందని వారు చెప్పడం జరిగింది. వారితో నేను కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మనకి 14వ ఆర్థిక సంఘం నుంచి ట్యాక్సుల రూపంలో వచ్చే షేర్ 42శాతానికి పెరిగిన తర్వాత, ఆ షేర్ వల్ల మనకి 2020 నాటికి దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మన వనరులు పెరుగుతాయి. ఇప్పుడు మనం తీసుకున్న ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాములకు అప్పులు చేయడం పెద్ద భారమేమీ కాదు. ఇదంతా కేపిటల్ ఎక్స్‌పెండిచర్.

కేపిటల్ ఎక్స్‌పెండిచర్ జరిగిన చోట కనీసం 25సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వరకు వాటిపై రిపేర్స్ వస్తాయి, మిగతావన్నీ కూడా పర్మనెంట్ అసెట్స్ అవుతాయి కాబట్టి కేపిటల్ ఎక్స్‌పెండిచర్ గురించి భయపడవలసిన అవసరం లేదు. కొన్నింటిలో రిటర్న్స్ వచ్చే అవకాశం కూడా ఉంది.

కొన్నింటిలో రాకపోవచ్చు. టూ బెడ్ రూమ్ ఇళ్లనిర్మాణం అన్నది వెల్ఫేర్ ప్రోగ్రాము కాబట్టి స్టేట్ సబ్సిడీ ఇస్తుంది కాబట్టి అక్కడ రిటర్న్స్ రాకపోవచ్చు. మిగతా సెక్టార్లలో రిటర్న్స్ వచ్చే అవకాశం ఉంది. రాని వాటి గురించి భయపడవలసిన అవసరం లేదు. ఇంత ధైర్యంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను, ప్రభుత్వం తీసుకున్న ఈ స్టెప్స్‌ని నేను మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను.

ఆయా విషయాలకు సంబంధించి కొన్ని మార్పులు తీసుకొస్తారనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందు వాటిని పెడుతున్నాను. ప్రభుత్వం కొన్ని విషయాలపై దృష్టిసారించి నిర్ణయాలు తీసుకోవలసిన బాధ్యత ఉంది కాబట్టి, ఫైనాన్స్ మినిష్టర్ గారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి చెబుతున్నాను. నేను పర్సనల్‌గా వారి దృష్టికి ఈ సమస్యను ఇంతకు ముందు కూడా తీసుకరావడం జరిగింది. రైల్వే లైన్లకు సంబంధించి మన రాష్ట్రంలో అండర్‌పాస్‌లు గానీ, ఓవర్ బ్రిడ్జీలు కానీ రావలసిన అవసరం చాలా ఉంది. గత రెండు, మూడు దశాబ్దాలుగా అవి పెండింగులో ఉన్నాయి. వాటి గురించి అప్పుడు ఏ ప్రభుత్వం ఎంత కష్టపడినా ఒక కొలిక్కి రాలేదు. మంత్రిగారికి పర్సనల్‌గా వీటిపై పూర్తి అవగాహన ఉంది కాబట్టి ఆర్ అండ్ బి శాఖలో తప్పకుండా రూ.50కోట్లో, రూ.100 కోట్లో సెపరేటుగా ఈ ఆర్ఓబిలకు, ఆర్‌యుబి లకు కేటాయించవలసిన అవసరం ఉందని మీద్వారా మరొకసారి ఫైనాన్స్ మినిష్టర్ గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

నిన్ననే విద్యాశాఖ గురించి చాలా చర్చించుకున్నాం. దానికి ప్రత్యేకమైన ప్లాన్ రాబోతోంది. అయినప్పటికీ ఆర్థికశాఖ పూర్తిగా అండగా నిలవకపోతే ఆ ప్లాన్స్‌కి చాలా ఇబ్బంది కలుగుతుందనే విషయాన్ని వారి దృష్టికి తీసుకరావడం జరిగింది. స్కూల్స్‌లో పిల్లలకి తాగునీటి సమస్య ఉంది. మా ఊరు ప్రక్కల రెండు గ్రామాలలో ఆర్వో ప్లాంట్లు పెట్టమని నన్ను అడిగినప్పుడు నేను అక్కడికి వెళ్లాను. అక్కడ రన్నింగ్ వాటర్ లేకపోతే ఎన్ని ఆర్వో ప్లాంట్లు పెట్టినా లాభం ఉండదు, Stagnated water ని అది పూర్తిగా క్లీన్ చేయలేదు. పాఠశాలలకు తాగునీటి సరఫరాని ఆర్‌డబ్ల్యుయస్ నుండి ఇస్తారా లేక ఏ శాఖలో కేటాయింపులు చేస్తారో కాని తప్పకుండా దానికి ప్రత్యేక కేటాయింపులు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎందుకంటే 17వేల పైచిలుకు స్కూల్స్‌కి రన్నింగ్ వాటర్ లేదు. ప్రభుత్వం ఈవిషయంలో చిత్తశుద్ధితో ఉందని మన విద్యాశాఖా మంత్రిగారు నిన్న స్వయంగా మన ముందు చెప్పారు. కాబట్టి ఆమేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అనేక అంశాలున్నాయి, వాటిని రాతపూర్వకంగా మంత్రిగారికి ఇస్తాను.

షాదీ ముబారక్ ఒక పెద్ద సంక్షేమ కార్యక్రమం . వెల్ఫేర్ ప్రోగ్రాములకు మన రాష్ట్రం ఎంత పెద్ద పీట వేసిందో అందరికీ తెలుసు, పూర్తిగా దేశం దృష్టినే ఆకర్షించింది. దేశంలోని ఎన్నో రాష్ట్రాలు మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీములను స్టడీ చేయడానికి వస్తున్నాయి. వెల్ఫేర్, డెవలప్‌మెంటు – ఈ రెండింటినీ సమానంగా తీసుకెళుతున్న ఈ ప్రభుత్వాన్ని పూర్తిగా అభినందిస్తూ, ఈ అప్రాప్రియేషన్ బిల్లును మనస్పూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః టీ విరామం కొరకు సభను పది నిమిషాలపాటు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11.30 a.m. for tea break)

11.40 ఉ. (తేనీటి విరామానంతరం సభ గం.11.58ని.లకు పునః ప్రారంభమయింది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు)

SRI SYED ALTAF HYDER RAZVI: Chairman Sir, thank you very much for giving me this opportunity. Sir before going to speak on the Appropriation Bills, I would like to point out the Financial scenario of Telangana State which has been inherited by the erstwhile State of Andhra Pradesh and the inherited part where the

regional Budgetary allocations we never used to know how much Telangana used to get Budgetary allocations and the expenditure spent on the Telangana and so these are all inherited issues from the United Andhra Pradesh because of that reason, because of that injustice, because of that two agitations of 1969 and 2001 and eventually the formation of Telangana State and after formation this is the Third Budget, which the Telangana has presented and I congratulate the Hon'ble Finance Minister for presenting continuously third Budget i.e. more than one lakh crore of allocation.

12.00 మ.

**APPROPRIATION BILLS / BUDGET ESTIMATES**

Chairman Sir, here I would like to point out about the Appropriation Bills for the year 2016 relating to the Budgetary Estimates for the current Financial Year – 2015-16 and next Financial Year 2016-17. The Hon'ble Finance Minister has come up with supplementary estimates of Rs. 22,740 crore for the year 2015-16. The Budget Estimates for the year 2015-16 has projected expenditure of Rs.1,15,689 crore.

However, while presenting the Budget for the year 2015-16 the Hon'ble Finance Minister has given the revised estimates which place the expenditure at Rs.1,00,62,000 crore. If you add up the Budget and supplementary estimates, the total expenditure would be at Rs.1,38,000 crore in 2015-16. If the supplementary estimates is added to the revised estimates we got a figure of Rs.1,22,802 crore. When the Hon'ble Finance Minister has indicated shortfall of Rs.15,627 Crore in the revised estimate vis-a-vis in the Budget Estimate, I wonder as to how such a massive out-lay for the supplementary estimates is arrived at.

Sir, this is the Audit Report of the Budget 2014-15, wherein, in the report it has been pointed out that the estimates of unrealistic Budget assumptions and weaknesses in expenditure and monitoring control were noticed during the year. The entire supplementary provision of Rs. 5,359 crore for the year 2014-15 proved as unnecessary as the expenditure stood at Rs.64,097 crore in less than the original Budget provision of Rs.1,00,323 crore and the saving for the current year Rs.42,584 crore i.e. 40% out of saving of Rs.24,622 crores were surrendered on 31st March, 2015. So, this clearly shows that unrealistic figures are there as it is more than Rs.22,000 crore is quite a big figure. While continuing to get the revenue receipts, the Government is anticipating more receipts in the near future.

There are four major revenue generating departments i.e. Commercial Taxes, State Excise, Stamps & Registrations, Transport Department which works out totally at Rs.36,229 crore as projected as it was Rs.46,495 crore. So, here is a shortfall of Rs.400 crore in those Tax Receipts. Similarly, non-tax receipts were projected at Rs.22,413 crore as per the Budget estimates and Rs.10,722 crore as per the revised estimates the collection worked out at Rs.8,000 crore by February, 2016. Here again the non tax revenue was also not projected and there was not much change in sharing the Central Taxes. Because the Central Taxes wherein the Central Grants to the State is also there. This means the actual budgetary expenditure may be between Rs.80,000 to 85,000 crore for the year 2015-16. It has resulted into huge shortfall in revised estimates and supplementary estimate together, the Tax revenues were not growing at anticipated rates because the targets were more ambitious and beyond the reach of the Official.

The non-tax receipts are also witnessing the huge shortfall because mining and other sectors are yielding anticipated collections. In another area where the Government projected the figures by sale of Government land regularization, these two areas put together in 2014-15 the target was set at Rs.6,500 crore. Similarly, in the year 2015-16 the target was again set at Rs.13,500 crore. So, eventually as against the target of Rs.25,000 Crore for these two years the Government has released only Rs. 259 Crore including Rs.9 Crore in the year 2014-15 and Rs.250 Crore in the year 2015-16. So, this money has been generated from the land

regularization scheme under G.O.Ms.No.59, and the target for the year 2016-17 is again fixed at Rs.10,900 crore, but, as far as I am concerned I feel, this is very difficult to achieve.

**REGULARISATION OF HOUSES**

With regard to G.O.Ms.Nos. 58 & 59, in connection with the land regularization scheme exclusively for the poor to an extent of 125 Sq. Yards, there are near about 3,80,000 applications are received for regularisation.

So, out of which, 1,20,000 were approved beneficiaries and the remaining 2.25 lakh applications are pending and we do not know whether they are rejected or not and I would like to know from the Hon'ble Finance Minister that what was the fate of the 2.28 lakh applications? What I understand is that from the G.O.Ms. No. 58, the people are asked to pay 10% of the cost, when the land was under their occupation. I would also like to know whether it is correct or not, under G.O.Ms.No. 59, wherein 28,776 applications were received and the Government had collected Rs.259 crore only. I would like to know as to how many applications are accepted and how many are rejected and what is the total revenue of the Government yet to realize under G.O.Ms.No.59.

Sir, apart from that, there are land for sales have also been identified in the State. Whether the Government was protecting those land for sale? There are about 1862 land for sale which amounts to 10,410 acres and roughly its cost is about Rs.14,000 crore. The Government is trying to protect it by erecting fencing compound wall. My suggestion is to put that land for better use in order to generate revenue and to develop commercial complexes since it is a prime locality and markets can be developed.

More especially in the city of Hyderabad wherever the Government lands have been identified such lands could also be utilised for Educational purposes. In the City, most of the Schools do not have their own school buildings and they are being run in private and rented buildings as such those lands can be utilised for this purpose also. Not only that, the Government can also develop parks and stadiums in the Government lands. Therefore, in the city there would be a breathing space for the residential buildings, since most of the buildings have become congested in the city of Hyderabad over a period of time.

**DISTRICT PLANNING COMMITTEES**

Apart from that, the District Planning Committees need to be constituted. This is an important area where the Government should concentrate and take immediate suitable steps to constitute the District Planning Committees. These Committees used to function under the guidance of the District Collector and settled small and tiny issues in the DPC.

**PROFESSIONAL TAX**

Sir, I would further like to bring to the notice of the Government that 60% of the Professional Tax is being collected from the GHMC and contributed to the State's Exchequer. In the year 2016-17 the Professional Tax collection is expected to be around Rs. 275 Crore. But, from this professional tax at least 95% should be given to the Local Bodies, because they are maintaining the city as well as roads and keeping them in a clean and neat. The GHMC share in the Professional Tax in the coming years we are expecting to be Rs.261 crore. However, the State Budget makes provision of Rs. 61 crore towards the share of the Professional Tax of the GHMC. Sir, it is a very small amount which the GHMC is getting. Here, what I would like to say is that there is every need to increase the share of the GHMC.

**ENHANCEMENT OF CDF**

We would like to thank the Government for having redoubled the Constituency Development Fund from existing Rs.1.5 crore to Rs.3.00 crore. I earnestly thank the Hon'ble Chief Minister as well as the Hon'ble Finance Minister for enhancing the Constituency Development Fund and keeping the entire fund Rs. 3.00 crore in the hands of the Legislators. Sir, with that amount small and small important and urgent works could be taken up in our respective constituencies. For example I would like to inform to the Government that considering the

urgent requirement of water in my adopted constituency is Goshamahal, I have sanctioned funds for setting up RO plants along with power thereby the Bore well water is being purified and the same is being is used for drinking purposes. So, these mineral plants are providing mineral water to all the Government Schools in my constituency. Like these important and immediate needs and requirements can be carried out of our Constituency Development Funds. This is an important thing which we are trying to contribute to the Government Schools and Colleges.

**DOUBLE BED ROOM SCHEME**

Apart from that, the flagship scheme of the Telangana Government i.e. two bed room scheme which is meant to provide shelter to the shelter less indigent and needy poorest of the poorer people in the State of Telangana and it is a very good scheme and the funds are being allocated from this year's budget, for which I thank the Government. Here, I would like to point out that exclusively in the City of Hyderabad there are 1472 slums, where 22 lakh people are residing for the last several years without any basic amenities. So, one lakh two bed room houses which this Government has proposed to build under the limits of GHMC, do not serve the purpose, as such I request the Government kindly to increase this figure of one lakh otherwise, many more people would lack shelter in Hyderabad itself.

**FOOD SECURITY CARDS**

Apart from that, the Government has issued Food Security Cards to the people living below the poverty line, but, still many of the families are not covered under this scheme. Therefore, I request the Hon'ble Finance Minister to conduct a special drive so as to cover all the BPL families who were not covered under this Food Security Scheme so far.

**QQSUDA**

Now, coming to the City of Hyderabad, in the Old City especially Quli Qutub Sha Urban Development Authority, in my Budget speech also I have pointed out that Rs.13 crore have been allocated out of which almost all Rs.10 Crore was going towards salaries only.

So, there is very little amount left for the developmental activities. The Quli Qutub Sha Urban Development Authority covers eleven Assembly segments i.e. Charminar, Bahadurpura etc. which are roughly covered 20,00,000 people. As such this meagre amount of Rs.3 crore will not be sufficient and I request through you to the Hon'ble Finance Minister that at least Rs.100 crore should be allocated to Quli Qutub Sha Uraban Development Authority.

**PENDING WORKS IN OLD CITY**

In the Budget, a huge sum of funds has been allocated authorising the Hon'ble the Chief Minister in emergency situations. In this regard, I would like to remind the Government that still there are some pending works in the Old City as far as sewerage lines are concerned and now this is high time to develop this infrastructure as soon as possible. The earlier Government i.e. Dr. Y.S. Rajyasekhara Reddy's Government had sanctioned Rs.2000 crore package to the old city. Still there are small and small works left over and in order to complete those works, at least Rs.500 crores are required. As such I request the Hon'ble Finance Minister at least to provide Rs.500 crore in this Budget so that all those pending works could be taken up and completed as soon as possible.

**MMTS**

Another important area, as far as transportation is concerned i.e. MMTS, the MMTS has come up in Phase-I in the year 2003 itself and thereafter, the Phase-II should also be taken up, but, in the year 2010 an outlay has been given for Rs.641 for the Phase-II of the MMTS. The revised estimate has been put up at Rs.896 crore, so 2/3$^{rd}$ of the funds have been provided by the State Government but only Rs.1 Crore has been provided in the State Budget i.e. 2016-17. I do not know how this can be worked out to carry out the extension of the MMTS services in Ghatkesar and Yadagirigutta which requires Rs.333 crore.

If sufficient funds are allocated in the present budget, the Phase-II MMTS could be completed, and if completed, this particular line would cover a lot of people into this transport system of MMTS.

**PENSIONS**

With regard to pensions, I would like to inform to the House that the Government of Telangana has enhanced pensions to the old aged persons, Widows and disabled sections @ Rs. 1,000/- per month and @ Rs. 1,500/- to the physically handicapped persons due to which about 32 lakh people are benefiting from it. But, still I strongly feel that there are some people who are yet to be covered under this scheme and as such they should also be paid.

**SHAADI MUBARAK**

Coming to the Welfare Schemes, the Welfare Schemes are working very well and I congratulate the Hon'ble Chief Minister for coming up with such a great scheme mainly the Shaadi Mubarak Scheme, which has become very popular and it has reached to every muslim minority house. The Government has increased funds for Shaadi Mubarak Scheme this year, for which, I would like to thank the Hon'ble Finance Minister. Apart from that, the Bankable Scheme and last year only Rs.100 crore was given. This year you have given Rs.150 crore. But, I feel that still it is insufficient, because one and half lakh people had applied for this particular scheme. In many places the Banks are not giving loans on one pretext or the other, even though the Government is ready to extend subsidy. The existing scheme is not being implemented in this way and it is not benefiting the indigent and needy people at large.

**URDU ACADEMY**

As far as the Urdu Academy is concerned, the Government has sanctioned a sum of Rs.23 crore and we welcome it.

**70 RESIDENTIAL SCHOOLS FOR MINORITIES**

Apart from that, there are 70 Residential Colleges, Minority Residential Schools which are established in the State, this is also a welcome move. 70 Residential Schools with an estimated cost of Rs. 350 crore, for that I congratulate the Hon'ble Finance Minister for that because you are giving lot of importance to Education Sector. In fact, the Minorities need it. We want to come up in the main stream who wants opportunities in the educational field. So, this is the great opportunity for the Minorities as such they should rise and avail this golden opportunity and get educated themselves through these newly sanctioned 70 Residential Educational Institutions.

**SCARCITY OF DRINKING WATER IN OLD CITY**

Lastly, in the City of Hyderabad, particularly in my Assembly segment, there is a lot of drinking water crisis, due to which the people are facing immense problems. The government has sanctioned only Rs.40 Crore under Summer Plan which in inadequate. As such I request the Government kindly to sanction additional funds to address this grave problem. Normally, in every summer, there is water scarcity, more especially for the last 2 years due to shortage of rainfall and I request the Hon'ble Finance Minister to kindly increase the funds from Rs.40 Crore to Rs.100 Crore in this budget itself, so that additional water tankers can be engaged for supply of drinking water through the Water Works Department.

**WAKF TRIBUNAL & APPOINTMENT OF REGULAR JUDGE**

Wakf Tribunal is there which deals with series of cases related to Wakf properties situated across the state of Telangana. However, for the last 2 years there is no permanent judge and only in-charge judges are posted and they are not taking care of the cases due to which several cases are pending in the Court. Therefore, I request the Government to appoint a Judge for the Wakf Tribunal as soon as possible. Lot of people are creating unnecessary litigation on various Muslim properties.

## GRANT-IN-AID TO WAKF BOARD

Lastly, I would like to thank the Government for having sanctioned a sum of Rs. 65 crore to the Wakf Board in the form of grant-in-aid for the maintenance of the religious structure i.e. Maszids, Dargas and also for construction of compound walls in order to protect the Maszids, but the said amount is .not being utilised for the last 2 years. Therefore, I earnestly urge upon the Government to take immediate suitable steps for addressing the issues which I have touched upon just now.

## BUDGET FOR MINORITIES

The Government has taken a very bold decision in sanctioning a huge sum of Rs. 1,204 crores for the benefit and development and welfare of minorities, which is a very good sum, which our party is warmly welcoming the decision of the Government. When compared with erstwhile Andhra Pradesh Government which had sanctioned only Rs.1,000 crore for all the 23 districts, the Telangana Government has allocated a huge sum of money in the budget, for which we are grateful to the Government. This Government is allocating a very good amount for the welfare of the muslim minorities for the last three years.

## SUPPORT TO APPROPRIATION BILLS

Overall, the Appropriation Bills which are brought before this august House, are welcome and on behalf of my party, I extend my support and cooperate with the Chair for passing these two Bills by the Hon'ble Chairman.

## THANKS

I thank the Hon'ble Chairman and the House as a whole for giving me this opportunity to rise to speak a few words on these Bills.

శ్రీ ఎన్. రామ చంద్రరావు : అధ్యక్షా, ఈ రెండు appropriation బిల్లులేవైతే మన ముందు ఉన్నాయో, అందులో ఉన్నటువంటి అనేక అంశాలపైన, దాని కేటాయింపులు, వచ్చే రాబడి విషయానికి సంబంధించి హౌస్‌లో పెట్టడం జరిగింది. ఈ రోజు బడ్జెట్ యొక్క allocations పైన, గతంలో పెట్టినవంటి బడ్జెట్‌లో కేటాయించిన అమౌంట్స్ ఏవైతే ఉన్నాయో, వాటిని ఏ విధంగా వాడడం జరిగిందో, ఒకసారి విశ్లేషణ చేసుకోవలసిన అవసరముంది. కొన్ని పథకాలలో, కొన్ని అంశాలలో పూర్తి స్థాయిలో గతంలో వాడడం జరగలేదు. ఇవన్నీ చూస్తూ ఉంటే ఇప్పుడు కూడా దాదాపు అదే పెద్ద స్థాయిలో బడ్జెట్ పెట్టడం జరిగింది. గతంలో సుమారుగా రూ.1,15,000 కోట్ల బడ్జెట్ ఉంటే, ఈ సారి రూ.1,35,000 కోట్లకు పైగా బడ్జెట్ పెట్టడం జరిగింది. అయితే ప్రభుత్వం నాన్ ప్లాన్ బడ్జెట్ తక్కువగా ఉంచి, ప్లాన్ బడ్జెట్ ఎక్కువగా ఉన్నటువంటి విషయాన్ని పదే పదే చెప్పడం జరుగుతోంది. ఈ యొక్క విషయం పైన మనం ఆలోచన చేయవలసి ఉంటుంది.

12.20 మ.

Expenditure under Plan Budget and expenditure under Non-Plan Budget గురించి మాట్లాడుకుంటే, ఏ విధంగా మనకు resources generate అవుతాయి అనే విషయం ఆలోచించవలసి ఉంది. ప్రభుత్వం ఈ రోజు అనేకమైనటువంటి flagship programmesతో ముందుకు వెళుతున్నది. Housing, Mission Kakatiya or Mission Bhagiratha లేదా సంక్షేమ పథకాలు కావచ్చు. వీటి కొరకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించడం జరుగుతున్నది. మరి వీటిపైన రాబడి ఏ విధంగా ఉంటుంది? మీరు చేపట్టిన double bedroom పథకం ఏదైతే ఉందో, దానికి కేటాయించిన బడ్జెటు మొత్తాన్ని చూస్తే, ప్రజలకే కాదు, మాకు కొంత అనుమానం కలుగుతుంది.

మొత్తం 2,60,000 ఇళ్ల నిర్మాణం ఏ విధంగా పూర్తి చేయబోతున్నారు? నిధులు ఎక్కడనుంచి వస్తాయి అన్నది కూడా బడ్జెట్‌లో స్పష్టత లేదు. కేంద్రం నుండి మనకు వచ్చే ఎక్సైజ్‌గాని, ఆక్ట్రాయ్‌గాని లేదా ఇతరత్రా పన్నుల ద్వారా వచ్చే ఆదాయం ఎక్కువలో ఎక్కువ రూ.40,000 కోట్లకు మించదు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేసుకుంటూ, ముందుకు వెళితే మాకేం అభ్యంతరం లేదు. కాని అది ప్రాక్టికల్‌గా ఉండాలి. అలా ఉంటూ ప్రజలకూ, ప్రతిపక్షాలకు, ఇతర పార్టీలకు కూడా ఈ పనులు పూర్తవుతాయనే నమ్మకం కలిగించాలి. ఎన్నికల

మానిఫెస్టోని మీరు పూర్తి చేసుకుంటామంటే ఎవరికీ అభ్యంతరం లేదు.

గత సంవత్సరం మీరు బడ్జెట్‌లో కేటాయించుకున్న నిధులను ఎంతమటుకు ఖర్చు పెట్టుకున్నారు? ఇచ్చిన హామీలను మేము 99 శాతం పూర్తిచేసామని గొప్పగా చెప్పుకుంటున్నారు. మీరు కేవలం ఆరంభం చేసి ఉంటారు. కేజీ టు పిజి ఇంకా అమలు కాలేదు.

విద్యా రంగానికి రూ.11,000 కోట్లు కేటాయించడం జరిగింది. అందులో దాదాపు రూ.9,000 కోట్లు నాన్-ప్లాన్ క్రింద చూపించారు. అంటే సిబ్బంది జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులు వగైరా. అంటే కేవలం రూ.2000 కోట్లు మాత్రమే real expenditure on Education Sector. ఈ స్వల్ప మొత్తంతో విద్యా వ్యవస్థను ఏ విధంగా తీర్చిదిద్దుతారో చెప్పలేదు.

ఇక ఆరోగ్య రంగానికి వచ్చినట్లయితే చాలా ambitiousగా మీరు పథకాలు రూపొందించారు. Super Speciality Hospitals హైదరాబాద్‌కి నాలుగు వైపుల రావాలని చెప్పారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక అధునాతన వైద్యశాలను, డయాగ్నస్టిక్ సౌకర్యాలతో పెడతామని చెబుతున్నారు. అందుకు సరిపడ నిధులు మీరు కేటాయించారా? ఈ రోజు సంక్షేమ పథకాలతో పాటు ప్రజల యొక్క ఆరోగ్యము, విద్య, వారికి అవసరమైన రోడ్లు, రవాణా ఇవన్నీ కూడా చూడవలసిన అవసరం ఉంది.

మరి వ్యవసాయం గురించి గాని, ఇరిగేషన్ గురించి గాని మీరు అనేక flalgship programmes గురించి చెబుతున్నారు. గత సంవత్సరం మీరు కేటాయించుకున్న పూర్తి మొత్తాలను మీరు ఖర్చు పెట్టడం జరగలేదు. పెండింగ్ ప్రాజెక్టులకు మీరు కేటాయించిన నిధులు ఎంత? అవి ఎప్పటికి పూర్తవుతాయి? నిధుల కేటాయింపు లేకుండా, administrative sanctions ఎలా ఇస్తున్నారు? ఫండ్స్ ఎక్కడనుంచి తీసుకువస్తారు? ఇవన్నీ కూడా చూస్తుంటే, budget is Utopian concept. అంకెలు చూస్తే చాలా బ్రహ్మాండంగా కనిపిస్తాయి.

ఉద్యోగస్తుల గురించి చెప్పుకుంటే మనకు తెలంగాణ రాష్ట్రం రావడానికి వారి పాత్ర ఎంతో కీలకమైనది. తొమ్మిది నెలలు గడిచినా వారికి ఇంకా పిఆర్‌సి ఎరియర్స్ అందలేదు. ముఖ్యమంత్రిగారిని మేము అడిగినప్పుడు తప్పకుండా క్లియర్ చేస్తామని చెప్పడం జరిగింది. వెంటనే వారికి ఆ ఎరియర్స్ చెల్లించవలసిన అవసరం ఉంది. ఉద్యోగస్తులకు మళ్లీ 2018లో పిఆర్‌సి వేయవలసి ఉంది. కాబట్టి well in advance ఆ కమిటీని constitute చేయాలి.

అలాగే వారికి డిఏ మరియు ఇతర చెల్లింపులు on par with Central Government చేస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నాను. ఈ రోజు Brahmin Coop. Federatrionకు రూ.100 కోట్లు ఇవ్వడం జరిగింది. చాలా కాలంగా అర్చకులు ట్రెజరీ ద్వారా తమకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. టెక్నికల్‌గా అది సాధ్యంకాదని మొన్న దేవాదాయ శాఖ మంత్రిగారు చెప్పారు. దేవాలయ అర్చకులను కూడా ఆదుకోవలసిన అవసరం ఉంది.

ఈ బడ్జెట్‌లో ఖర్చు పెట్టవలసిన నిధులు ఎక్కడనుంచి వస్తాయో చెప్పడం లేదు. కేంద్రం నుండి వచ్చే FRBM ఇప్పుడు మూడు శాతం ఉంది. దానిని మూడున్నరశాతానికి కేంద్రం ఆమోదం పొందుతామని చెబుతున్నారు. దానికి కేంద్రం నుండి అనుమతి రావలసిన అవసరం ఉంటుంది. ఇందులో అనేక రకాల సమస్యలు ఉన్నాయి. మీరు చాలా పెద్ద ఎత్తున అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు. మాకు సంతోషమే. అవన్నీ సమయానికి పూర్తి కావాలి. గతంలో సగంలో ఆగిపోయిన పథకాలు ఉన్నాయి. ఆ విధంగా ఈ స్కీమ్స్ కాకుండా, ప్రజా ధనం వృథా కాకుండా మీరు ప్రయత్నం చేయాలని మేము కోరుకుంటున్నాము.

ఈ రోజు బడ్జెట్‌లో మీరు అనేక అంశాల పైన కేటాయింపులు చేసారు. కాని, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం లేదా SC/ST Sub-Plan గాని వీటన్నిటినీ చూస్తుంటే, గత సంవత్సరం కేటాయించిన దానిలో సగమే ఖర్చు చేయడం జరిగింది. ఆ మిగిలిపోయిన నిధుల్ని క్యారీ ఫార్వర్డ్ చేయవలసిన అవసరం కూడా ఉంటుంది. మన మీద ఆ

legal obligation ఉంది. కాని ఆ ఫండ్స్ డైవర్ట్ అవుతున్నాయని అనేకమైనటువంటి అనుమానాలు వస్తున్నాయి. అటువంటివన్నీ మీరు క్లియర్ చేస్తూ, ఈ Appropriation Bill పట్ల మేము పూర్తిగా సంతృప్తికరంగా లేకపోయినప్పటికీ, ఈ రాష్ట్రం ముందుకు పోవాలనే ఆలోచనతో, మేము ఈ Appropriation Bill ను పూర్తిగా సపోర్ట్ చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెటు, తరువాత ద్రవ్య వినియోగ బిల్లు మీద ఈ రోజు పెద్దల సభలో ఆమోదం కొరకు చర్చ పెట్టారు. ఈ ద్రవ్య వినియోగం 100 శాతం సద్వినియోగం అవుతుందని నేను ఆశిస్తున్నాను. అలాగే ఇది lapse కాకూడదని ఆశిస్తున్నాను. గత సంవత్సరంలో కేటాయింపులు ఎక్కువ, ఖర్చు పెట్టింది తక్కువ. SC,ST,BC, Minoritiesలో చాలా disparities ఉన్నాయి. SC,ST Sub-Plan చట్టం చేసాము కాబట్టి, చీఫ్ సెక్రటరీ ర్యాంక్‌లో ఒక నోడల్ ఆఫీసర్‌ను పెట్టి, ప్రతి పైసా SC,ST,BC మరియు మైనారిటీలకు చెందే విధంగా చర్యలు తీసుకుంటారని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రజల మీద పన్నుల భారం మోపకుండానే అభివృద్ధికి కావలసిన నిధులను సమకూర్చుకోవడం ప్రభుత్వం వ్యూహం అని ఆర్థిక మంత్రిగారు తమ ప్రసంగంలో చెప్పడం జరిగింది. మనసా,వాచా వారు దానికి కట్టుబడి ఉంటారని, వారు ఎలాంటి విద్యుత్ చార్జీలు, నీటి చార్జీలు, ఆర్టీసి మరియు ఆస్తి పన్నులు పెంచరని ఆశిస్తున్నాను. ప్రజలు కరువుతో పాటు అనేక రకాల ఇబ్బందులలో ఉన్నారు. అన్నమో రామచంద్రా, నీళ్లో రామచంద్రా అనేటటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో, ఆర్థిక మంత్రిగారు తమ రిప్లైలో ఆ విధంగా చెబుతారని నేను ఆశిస్తున్నాను. ముఖ్యంగా వ్యవసాయం చాలా కుదేలయింది. మా సోదరుడు రామచంద్రరావు కూడా మనతో కలిసి రావాలి. మనం మూడువేల కోట్ల రూపాయల సహాయం అడిగితే, ఏడువందల ఎనభై తొమ్మిది కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి, యాభై మూడు కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేసారు. కాబట్టి మనం రెండు సభల ద్వారా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వం మొత్తం మూడు వేల కోట్ల రూపాయల సహాయం అందించవలసిన అవసరం ఉంది. కేంద్రం పెద్దన్న పాత్ర వహించాలి. మా తెలంగాణ కూడా దేశంలో ఒక భాగమే..అనే విధంగా మనం తీర్మానం చేయవలసిన అవసరం ఉంది. రామచంద్రరావు గారు కూడా తెలంగాణ బిడ్డనే కాబట్టి ఈ విషయంలో వారు మనతో కలిసి రావాలి. ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో అందరం కలిసి పోదాం.

కరవు డిక్లేర్ చేయవలసిన అవసరం ఉంది. వ్యవసాయ ఎమర్జెన్సీ డిక్లేర్ చేయవలసిన అవసరం ఉంది. ఏకమొత్తంగా రైతులకు దయచేసి రుణ మాఫీ చెయ్యండి. అలాగే ఫీజు రీఇంబర్స్‌మెంటు ఇంకా పెండింగ్‌లో ఉంది. ముఖ్యమంత్రిగారు ఆన్ రికార్డు చెప్పారు, ఏప్రిల్ లోపు క్లియర్ చేస్తామని. దానికి కట్టుబడి ఉండండి. మెస్ చార్జీలు పెంచండి. హాస్టల్స్‌లో సన్నబియ్యం ఇస్తున్నట్లే, పిల్లలకు ఇతర బెనిఫిట్స్ కూడా ఇవ్వండి. మా భద్రాచలం సీతారాముడి కళ్యాణం దగ్గరకు వస్తున్నది. పక్కన మా తుమ్మల నాగేశ్వర రావుగారు కూడా ఉన్నారు. కాబట్టి మా దేవాలయానికి రూ.100 కోట్లకు తగ్గకుండా అనౌన్స్ చేస్తారని నేను ఆశిస్తున్నాను.

మరొక అతి ముఖ్యమైన అంశం B.C. అంటే benefit of cost. అంటే మనం పెట్టినటువంటి Plan Budgetకు benefit of cost ఎంత వస్తుంది అనేది బేరీజు వేసుకుని, అదనపు భారం పడకుండా, capital gain ఎంత ఉంటుంది అనేది చూడవలసిన అవసరం ఉంది. అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లు నాన్ ప్లాన్‌లో పెట్టారు. తీసుకున్న రుణాన్ని ఏ విధంగా రీ పేమెంటు చేస్తాము? మనం 16.1 శాతం అప్పుల్లో ఉన్నాము. ఇది అప్పుల తెలంగాణ కాకుండా ఉండడానికి మీరు తీసుకునే చర్యలు ఏమిటో కూడా ఆర్థిక మంత్రిగారు చెప్పే రిప్లైలో ఉంటుందని ఆశిస్తున్నాను.

ఈ రోజు ప్రజలు ఆశగా ఉన్నారు. వారు అనేక రకాల ఇబ్బందుల్లో ఉన్నారు. మేము అనేక రకాల సూచనలు చేసినప్పటికీ, మీరు as it isగా ఈ ద్రవ్య వినియోగ బిల్లు మా ముందు పెట్టారు. నైతికంగా, మనస్ఫూర్తిగా మేము సమర్థించక పోయినప్పటికీ, ఈ రాష్ట్రం ముందుకు పోవాలి, టెక్నికల్‌గా కంప్లైన్స్ ఉన్నాయి కాబట్టి, ఆ రకంగా ఆలోచించి, ఈ రాష్ట్రఅభివృద్ధిలో మేమందరం కూడా భాగస్వాములమేనని భావించి, తెలంగాణ ఇచ్చిన పార్టీగా, పోలవరం మీద కూడా రెండు బ్యారేజీలు కట్టాలి, అక్కడ గిరిజనులు చేసే అరణ్య ఘోషను వినిపించుకోండి, మీరు చేసే re-designing and re-engineeringలో పోలవరాన్ని కూడా చేర్చండి, మరొక రెండువేల కోట్లు విడుదల చేస్తే, మహబూబ్‌నగర్‌లో పెండింగ్ ప్రాజెక్టులు క్లియర్ అవుతాయని చెబుతూ, మహిళా సంక్షేమం గురించి కేంద్రం ICDS ఆపివేసింది. మనకు కేంద్రం నుండి రూ.7000 కోట్ల పన్నుల బకాయిలు ఉన్నాయి. అఖిల పక్షం తీసుకువెళ్లండి. పునర్విభజన చట్టంలో బయ్యారం స్టీల్ ప్లాంట్ వంటి అనేక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. తీర్మానానికి మీరు అవకాశం ఇస్తే, తరువాత చేస్తాము. కేంద్ర ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఉంది. Tax benefits ఇవ్వవలసిన అవసరం ఉంది.

ఈ ద్రవ్య వినియోగ బిల్లు in toto, నూటికి నూరు శాతం అమలు చేస్తారని, ఒక వేళ ఐదు శాతం పెండింగ్ ఉంటే, దానిని carry forward చేస్తారని, BC & Miniority Sub-Plan గురించి ఆలోచన చేస్తారని ఆశిస్తూ, ఆ రకంగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ, మీరు ఇచ్చిన సమయానికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆర్థిక మంత్రిగారు తమ రిప్లైలో అన్నిటికి సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను. రాష్ట్రఅభివృద్ధిలో అటు వాళ్లనీ, ఇటు వాళ్లనీ కలుపుకుని ముందుకు పోదాం. అప్పుల తెలంగాణ కాకుండా చూసుకుందామని ఆశిస్తూ , ముగిస్తున్నా. Thank you.

డా. పల్లా రాజేశ్వర రెడ్డి : అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. బడ్జెట్ గురించి అనేక మంది మాట్లాడుతూ ఖర్చు కాని అంశాన్ని ఎక్కువగా ప్రస్తావించారు. 80 శాతం కంటే ఎక్కువ ఖర్చు కావడం లేదన్నారు. గత పది సంవత్సరాల నుండి చూసినట్లయితే 79.52 శాతం కంటే ఎక్కువ ఖర్చు కాలేదు. ఈ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల కాలంలో అంతకంటే ఎక్కువనే ఖర్చు చేయడం జరిగింది. ఈ బడ్జెట్ రూపకల్పనలో మొట్టమొదటి సారి మా ఆర్థిక శాఖామాత్యులు, ఆర్థిక శాఖ అధికారులు, ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు తయారు చేసారు.

Just now, my learned colleague from AIMIM Party said that earlier, in the erstwhile Government, there was no clarity on the budget as to which part of money is going to which region, how much Telangana is getting and how much Andhra Pradesh and Rayalaseema regions are getting. Nobody knew about this. But, this is for the first time, everybody knew about the allocations and the Officers at District level are also aware as to how much they are getting.

కాబట్టి ఖచ్చితంగా మా ఆర్థిక శాఖామాత్యులు చెప్పినట్లు అధికారులను శాఖల వారీగా సమావేశపరచి, వారికి ఎంత బడ్జెటు కావాలి, ఎంత ఖర్చు పెట్టగలుగుతారు అనే విషయాల పట్ల ఒక క్లారిటీ అన్నది వచ్చింది. కాబట్టి ఇంతకుముందులా కాకుండా, ఈ సారి ఐదో, పదో శాతం ఎక్కువ ఖర్చు పెరుగుతుంది. ఇది reality budget అని, peoples budget అని మేము నమ్ముతున్నాము.

Non-Plan and Plan Budgetలో ఎప్పుడూ తారతమ్యాలు ఉంటాయి. Non-Plan ఎక్కువగాను, ప్లాన్ బడ్జెట్ అనేది తక్కువగాను ఉంటుంది సాధారణంగా. కాని ఈ రోజు మొట్టమొదటి సారి, భారతదేశంలోని మిగిలిన రాష్ట్రాల కంటే భిన్నంగా, మనం ప్లాన్ బడ్జెటు ఎక్కువగా పెట్టుకున్నాము. అది మనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.దాన్ని కూడా ఎల్‌ఓపి గారు విమర్శించారు. Plan Budget ఎక్కువగా ఉండటమే కర్టని మేము భావిస్తున్నాము. ప్లాన్ బడ్జెట్‌లో కూడా రెండు రకాలున్నాయి. అది direct plan budget మరియు indirect plan budget. మిషన్

భగీరథ గాని, డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం కావచ్చు. ఈ రెండు పథకాలకు మీరు నిధులు ఎక్కణ్ణుంచి తీసుకువస్తారని అడుగుతున్నారు.

12.40 మ. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన 10 నెలల కాలంలోనే అద్భుతమైన ప్రగతి కనపడుతుంది. అతి తక్కువ కాలంలోనే పది నియోజక వర్గాలలో నీళ్లు ఇవ్వడం జరిగింది కాబట్టి పాలన మీద ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దు. హడ్కో నుండి నిధులు ఎలా వస్తాయని షబ్బీర్ ఆలిగారు అన్నారు. హడ్కో నుండి రూ.21,000 కోట్లు వస్తున్నాయి. దానిలో ఎంత విడుదల చేస్తున్నారు అని అడుగుతున్నారు. చిత్తశుద్ధితో అభివృద్ధి సంక్షేమం అని పనిచేస్తే ఎవరిని అడిగినా నిధులు మంజూరు చేస్తారు. ఈరోజు రుణభారం మనకు 16.1% ఉంది. దానికి లోబడే మనం రుణాలను తీసుకోవడం జరుగుతుంది.

మిషన్ భగీరథ గాని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకుగాని వాటికి సంబంధించి మనకు రిటర్న్స్ ఉండవు అవి అభివృద్ధి కోసం చేసే సంక్షేమ పనులు దానికి మిగతా అధికారులు ఒప్పుకున్నారు నిధులు ఇస్తున్నారు దాని మీద వేరే సందేహాలు పెట్టుకోవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.

వ్యవసాయ రంగంలో కూడా పలు సమస్యలు ఉన్నాయన్నారు కానీ దీనికి కారణం గత పాలకులు. మేము వచ్చి 22 నెలలు అయ్యింది అతి తక్కువ సమయంలో తిమ్మిని బమ్మి చేసే కార్యక్రమాలు ఎక్కడా ఉండవని తెలియజేస్తున్నాను. ఈ 22 నెలలలో రైతుల రుణమాఫీ చేయగలిగాము, ఇంకా కొద్దిగా మిగిలింది వచ్చే సంవత్సరానికి మొత్తం మాఫీ చెయ్యాలని అనుకుంటున్నాము.

విద్యుత్‌ను 6 గంటలు సరఫరా చేస్తూ పంటపొలాలకు కూడా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నాము. విత్తనాలను, ఎరువులను సమయానికి సరఫరా చేయగలిగాము. మార్కెట్‌లో ఉన్న విత్తనాల, ఎరువుల దోపిడీని కొంతవరకు తగ్గించ గలిగాము. వ్యవసాయంలో నీటికొరత అన్నారు షబ్బీర్ అలి గారి రెండు ఎకరాలలోనేకాదు ముఖ్యమంత్రిగారి పంటపొలాలకు కూడా అదే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారి పొలం అయితే నీళ్లు ఎక్కువ వస్తాయా అన్నారు. నేను 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్నాను. ఈ సంవత్సరం పంట మొత్తం ఎండిపోయింది. మామిడి చెట్లు కూడా ఎండిపోతున్న పరిస్థితి ఉంది. దీనికి కారణము 6 దశాబ్దాలుగా మీ ప్రభుత్వాలు చేసిన ఘనకార్యాలవల్ల ప్రాజెక్టులకు నీళ్ల రాకపోవడం,

(అంతరాయం)

చెరువులు పాడైపోయాయి, ప్రాజెక్టులకు నీళ్ల రాకపోవడం, అడవుల నరికివేత వీటి కారణంగా ఈనాడు నీటి సమస్య ఏర్పడింది. మా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సమస్యలను ఒక్కొక్కటి తీర్చుకుంటు వస్తున్నాము.

25 రాష్ట్రాలలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే సాగు నీటి కోసం రూ.25,000 కోట్లు కేటాయించింది. మీరు అడవులు నరికివేస్తే మేము హరితహారం ద్వారా చెట్లను పెంచుతున్నాం, మీరు ప్రాజెక్టులకు నీళ్లు ఇవ్వకపోతే కొన్ని కోట్ల రూపాయలు కేటాయించి ప్రాజెక్టులు కట్టుకుంటున్నాం. చెరువులు పాడైపోతే మిషన్ కాకతీయ ద్వారా బాగుచేసుకుంటున్నాం ఇలా అన్ని కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నాం. 22 నెలలలో తీర్చే సమస్యలు కావు ఇవి. వీటిని తీర్చడానికి 22 సంవత్సరాలు పడుతుంది.

ఈనాడు ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు కోటి మంది పైగా జనాభా ఉన్నారు. మరి ఇన్ని రోజుల నుండి గాంధీ, ఉస్మానియా తప్ప వేరే హాస్పటల్స్ కట్టలేదు కాంగ్రెస్ పాలనలో. ఈనాటికి ఉస్మానియాలో ICU లో పరిస్థితి బాగోలేదు మీరు చేసిన పాలన ఏం ఉందని అడుగుతున్నాను. తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్‌లో ఆరోగ్యం కోసం రూ. వెయ్యి కోట్లు కేటాయించాము. హైదరాబాద్‌లో 4 పెద్ద కార్పోరేట్ హాస్పటల్స్‌ను ప్రారంభించబోతున్నాం. అదే విధంగా జిల్లాలో ఉన్న హాస్పటల్స్‌ను బాగుచేసుకోబోతున్నాం. ప్రతి హాస్పటల్స్ యొక్క బెడ్ రేషియోను పెంచబోతున్నాం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: ఇది అప్రాప్రియేషన్ బిల్లు కాదు దీనిలో ఏమైనా మార్పులు ఉంటే చెయ్యాలి తప్ప గత ప్రభుత్వం, గత ప్రభుత్వం అంటారు. తెలంగాణ రాష్ట్రం గురించి మేము పోరాటాలు చెయ్యలేదా? మేము త్యాగాలు చెయ్యలేదా? మా పార్లమెంట్ సభ్యులు సస్పెండ్ కాలేదా? ఉద్యమకాలంలో మా యం.పి.లు జైళ్లకు వెళ్లలేదా? మా వివేక్ యం.పి.గారి అమ్మాయి పెండ్లి రెండు రోజులు ఉందనగా జైలు నుండి విడుదల అయ్యారు. మాట్లాడితే గత ప్రభుత్వం, గత ప్రభుత్వం అంటారు. మీ ప్రభుత్వం వచ్చి 22 నెలలు అయ్యింది. యునైటెడ్ స్టేట్స్‌లో ఒక సంవత్సరంలో అభివృద్ధి 88%ని సాధించారు. మినిష్టర్‌గారు సమాధానం ఇవ్వాలి.

శ్రీ పల్లా రాజేశ్వర రెడ్డి: మా లెక్కలు, అంకెలు అన్ని మా ఆర్థికమంత్రిగారు తెలుపుతారు. ప్రతిపక్షాలవారు 25 నిమిషాలు మాట్లాడినా మేము ఏం అనలేదు. 22 నెలల కాలంలో మా తెలంగాణ ప్రభుత్వం చేసిన వాటిని చెయ్యలేదని, చెయ్యబోతున్నవాటికి అనుమానాలు వ్యక్తం చేస్తే జవాబు చెప్పడం మా బాధ్యత.

ఈ బడ్జెట్‌ను ఎలా తయారుచేసారంటే అన్ని జిల్లాలలో అన్ని శాఖలలో ఎంత కావాలో మంత్రులు అందరూ నిర్ణయించుకొని తయారుచేసిన బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ చాలా ప్రజారంజకంగా ఉంది. మేము చేస్తున్న కార్యక్రమాల్ని చూసి హర్షించాలి తప్ప హడ్కో వాళ్లకు లెటర్స్ రాయడం, విమర్శించడం సరైనది కాదని తెలియజేస్తూ మా తెలంగాణ ప్రభుత్వం తరుపున దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాము.

MR. CHAIRMAN: Now, I have an announcement to make.

### ANNOUNCEMENT

I am to announce to the House that the Lunch has been arranged for the Hon'ble Members in the Dining Hall of the Jubilee Hall. All the Hon'ble Members are rquested to participate in the Lunch and the Press is also invited for the lunch.

MR. CHAIRMAN: Now, lunch break for ½ hour.

(Then the House adjourned at 12.50 p.m. for Lunch Break)

1.00 మ. (సభ మధ్యాహ్నం 1.00 గంటలకు పునః ప్రారంభమైనది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు.)

మిస్టర్ ఛైర్మన్ : చర్చకు ఆర్థిక శాఖ మంత్రిగారు సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు పైన గౌరవ సభ్యులు మహమ్మద్ అలీ షబ్బీర్, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, రామ చంద్రరావు, పొంగులేటి సుధాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొంపల్లి యాదవ రెడ్డి గార్లు వాళ్ల అనుభవాల రీత్యా, అనేక సూచనలు, సలహాలు ప్రభుత్వానికిచ్చినందుకు, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. కాని రెండు విషయాల గురించి గౌరవ సభ్యులకు మరొక్కసారి వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను. పదే పదే అదే లెక్కల ప్రస్తావన మీరు చేస్తున్నారు. దీనిమీద బడ్జెట్‌లో సమాధానం చెప్పిన సందర్భంలోనే, ఈ అన్ని అనుమానాలను మీరు లేవనెత్తిన ప్రశ్నలకు నేను clarify చేసినట్లుగా భావిస్తున్నాను. అయినా మీకు కొన్ని విషయాలలో ఇంకా అనుమానాలున్నాయి. ఈ బిల్లును పాస్ చేయించుకునే కర్తవ్యం నా మీద ఉంది కాబట్టి తప్పకుండా నేను మిమ్ములను convince చేసి, ఒప్పించగలమనే విశ్వాసం ఉంది.

రెండవది – తెలంగాణ ఉద్యమ ట్యాగ్‌లైన్‌లోనే నీళ్లు, నిధులు, నియామకాల సమస్యల గురించి మనమందరం మాట్లాడుకోవడం జరిగింది. నిధుల విషయంలో we proud to say... ఆ నాడు "సొమ్ము మాది సోకు మీది" అనేది ఏదైతే చెప్పామో, ఈ రోజు ఇది అక్షరాల సత్యమని తేలింది అధ్యక్షా. గత 10 సంవత్సరాల కాలంలో 2004 నుంచి 2014 వరకు ఏ boom periodగా, ఏ గొప్ప అభివృద్ధి చెందిన పీరియడ్‌గా మనం భావిస్తామో, అప్పుడు కూడా 49.5 శాతం తెలంగాణ ఆదాయమైతే, ఇక్కడ ఖర్చు పెట్టిన డబ్బు కేవలం 38.5 శాతం మాత్రమే. మన దగ్గర ఉన్నటువంటి ఆదాయాన్ని ఇక్కడ తక్కువగాను, అక్కడ ఎక్కువగాను ఖర్చు పెట్టిన విషయం మీరు మంత్రిగా ఉన్నటువంటి కాలంలోనే ఇది మీకు అనుభవం. అందువల్ల

ఈ రోజు మన నిధులు మనకేనేటువంటి భావన ఏదైతే ఉందో, అక్షరాల తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సాధించుకోవడమనేది మనందరి గర్వకారణంగా చెప్పవచ్చు.

మూడవది – సప్లిమెంటరీ బడ్జెట్ గురించి ఇక్కడ, అక్కడ సభలో కూడా మాట్లాడారు. సప్లిమెంటరీ బడ్జెట్ అంటే మళ్లీ ఒక లక్ష కోట్లకు ఇది additional కాదు. మళ్లీ నేను విమర్శ కోసం చెప్పడం లేదు గాని, గతంలో బడ్జెట్ రూపకల్పన సందర్భంలో కేవలం దానిమీద అనుభవం ఉన్నటువంటి ఆ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఆయా శాఖల వారిగా గతంలో రాసుకున్నదేదైతే ఉన్నదో, దానిని బట్టి ఎక్కువ, తక్కువ అంకెలు రాసుకున్న సందర్భాలు తప్ప, సవివరంగా పథకాల గురించి గాని, పథకాలకోసం కేటాయించబోయే డబ్బుల గురించి గాని, ఆ డబ్బు ఖర్చైందా? లేదా? ఖర్చైతే ఎంత వరకు ఖర్చైంది? అసలు దాని ఫలితమేంది అనేటువంటి లోతుకు మనం పోక పోయేది. మొదటి సారి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, re invented, re-oriented తెలంగాణ అంటున్నారు కాబట్టి, మనం గొప్ప రాష్ట్రంగా ఏర్పడాలనే సంకల్పంతో కన్నీళ్లు, కష్టాల నుంచి ఈ రాష్ట్రాన్ని బాగుచేయాలనే ఉద్దేశ్యంతో మనం తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకోవడం జరిగింది. కాబట్టి 2014–15 సంవత్సరంలో బాగా లోతుకు పోవాలనే సంకల్పం ఉన్నప్పటికి, ఆ నాడు మన దగ్గర లెక్కలు లేవు కాబట్టి, పోలేక పోయాం.

2015–16 సంవత్సరంలో ఇంకా కొంత క్లారిటీ ఉన్నప్పటికి కూడా, పూర్తి క్లారిటీ రాలేదు కాబట్టి కొంచెం depthకు పోలేకపోయాం. కాని 2016–17 సంవత్సరంలోని బడ్జెట్ రూపకల్పన సందర్భంగా, ఉన్న దాన్ని 2014–15, 2015–16 సంవత్సరాలలో ఉన్నటువంటి అనుభవాలు గాని, అంకెలు గాని, ఆదాయాలు గాని, ఖర్చు గాని కొంత ఉంది. కాబట్టి, దీనిని గొప్పగా streamline చేసుకోవాలన్న సంకల్పంతో, దాదాపుగా గౌరవ ముఖ్యమంత్రిగారే అన్ని శాఖల అధికారులతో including H.O.Dsతో, మంత్రులతో 2 నెలల పాటు సమావేశం ఏర్పాటు చేసి, 840 అకౌంట్లుంటే, ఇవాళ 380 పద్దులు తగ్గించుకొని, streamline చేసుకొని, మనం ఈ రోజు బడ్జెట్ రూపకల్పన చేసుకున్న విషయాన్ని, గౌరవ సభ్యులు మరువకూడదని, ఇవాళ ఈ గొప్ప మార్పును అర్థం చేసుకోవాలని చెప్పి, నేను కోరుతున్నాను. allocation లో accuracy లేదు కాబట్టి, ఇవాళ ఈ సప్లిమెంటరీ అవసరాలు పడ్డాయి తప్ప, ఇంకొకటి కాదు. రాబోయే కాలంలో సప్లిమెంటరీ బడ్జెట్ ఇవాళ ఇంత పెద్ద మొత్తంలో ఉండే ఆస్కారం లేదని, గౌరవ సభ్యులు గుర్తు పెట్టుకోవాలని, నేను మనవి చేస్తున్నాను.

సప్లిమెంటరీ బడ్జెట్‌లో రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌ని క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌గా మార్చుకోవాలన్నా, ఒక శాఖ నుండి ఇంకో శాఖకు మార్చుకోవాలన్నా, నాన్ ప్లాన్ నుంచి ప్లాన్‌కి మార్చుకోవాలన్నా కూడా తప్పకుండా re-appropriate చేసుకోవాల్సిన అవసరముంది. కాబట్టి, సవరించిన అంచనాలలో భాగంగానే, supplementary estimates ఉన్నాయి. కాబట్టి దీనిని అదనంగా భావించి, ఇంత ఖర్చు ఎక్కడదనేటువంటి భావన, గౌరవ సభ్యులకు రావొద్దని చెప్పి, తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే ఆర్థికాభివృద్ధిలో మనకు బ్రహ్మాండమైనటువంటి ఆదాయమయితే ఉన్నది. ఒక గొప్పతనమేందంటే, ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా recession ఉన్నప్పటికి కూడా తెలంగాణ రాష్ట్రం మాత్రం ఆ impact లేకుండా, ఇవాళ మనం ముందుకు పోతున్న విషయాన్ని గమనించమని చెప్పి మాత్రమే నేను కోరుతున్నాను అధ్యక్షా. ఎందుకంటే ఇవాళ భారత ఆర్థిక వ్యవస్థ మన దేశ GSDP (Gross State Domestic Product) కంటే కూడా, మన తెలంగాణ GSDP ఇటువంటి పరిస్థితిలలో కూడా 11.7 శాతంగా ఉందని, నేను గర్వంగా ప్రకటిస్తున్నాను. దీంట్లో ఏమి మార్పు లేదు.

అలాగే మనకు వచ్చే SOTR (State Owned Tax Revenue) ఏవైతే ఉన్నాయో, దాంట్లో కూడా దాదాపుగా 15.5 శాతం గ్రోత్ ఉన్నట్లుగా ఇప్పటికే ప్రకటించడం జరిగింది. మనకు తెలిసి చాలా మందిలో తెలంగాణ వస్తే, ఏమౌతుందో అనేటువంటి ఆందోళన ఉండేది. వెళ్లగొడతారా?

భూములు గుంజుకుంటారా? అసలు పరిపాలన సవ్యంగా నడుస్తుందా? ఇక్కడ శాంతిభద్రతలుంటాయా? ఇది కుక్కలు చింపిన విస్తరాకవుతుందా? ఏరో రజాకారుల పరిపాలనవుతుందా? ఇలా రకరకాల అనుమానాలుండేవి. అలాగే ఇవాళ మనం సాధించిన గొప్ప విషయమేమంటే, పెన్షన్‌లు ఇవ్వడం గొప్పతనం కాదని మొన్ననే చెప్పడం జరిగింది. అదేవిధంగా నిధుల విషయంలో కేటాయింపులు పెంచుకోవడం గొప్పతనం కాదు. అసలు గొప్పతనమెక్కడుందంటే, మన తెలంగాణ ఒక గొప్ప రాజకీయపరమైన స్థిరత్వమున్న రాష్ట్రంగా, ఒక మంచి vision ఉన్నటువంటి రాష్ట్రంగా, గొప్పగా అభివృద్ధి చెందడానికి ఆస్కారమున్న రాష్ట్రంగా ప్రపంచానికి ఇవాళ తెలియజెప్పడమనేది, మనం సాధించుకున్న గొప్ప విజయంగా భావించాలని, నేను తెలియజేస్తున్నాను.

1.20 మ. 2016-17 గ్రోత్ ఎందుకు ఎక్కువ రేటు ఉందంటే వేచి చూసే ధోరణి వుండేది, కానీ ఈరోజు లేదు. గతంలో మన ప్రక్క రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఇన్వెస్ట్ చేసిన వాళ్లున్నారు, విజయవాడలో ఇన్వెస్ట్ చేసిన వాళ్లున్నారు, రకరకాలుగా ఇన్వెస్ట్ చేసిన వాళ్లున్నారు. మళ్లీ అంతిమంగా తెలంగాణ రాష్ట్రం మాత్రమే అన్ని రకాల బిజినెస్‌కి అనుకూలమని, రియల్ ఎస్టేట్ కావచ్చు, ఏ వ్యాపారమైనా గొప్పగా ఉంటుందని భావించారు కాబట్టే మళ్లీ వాళ్లు ఇక్కడికి వచ్చే ఆస్కారం ఉంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో 30శాతానికి పైబడి గ్రోత్ ఉందంటే మళ్లీ ఈరోజు హైదరాబాదు ఎలా గ్రో అవుతోందనేది మనకు అర్థం అవుతుంది.

అధ్యక్షా, షబ్బీర్ ఆలి గారు ఆనాడు మంత్రిగా ఉన్నారు. గ్రోత్ అంతా హైదరాబాదులోనే జరుగుతోంది, దీన్ని వికేంద్రీకరించి మిగతా నగరాలను కూడా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ఫార్మా సిటీని తీసుకెళ్లి విశాఖపట్నంలో పెట్టారు. మేము ఆనాడే అన్నాం - భర్త మీది కోపంతో సంకలో ఉన్న పిల్లను బావిలో వేసుకోవద్దనే సామెతను కోట్ చేస్తూ చెప్పాను. ఎలుకల బాధకి ఇళ్లు తగలబెట్టుకోవలసిన అవసరం లేదని కూడా చెప్పాం. ఫార్మా రంగాన్ని మీరు విశాఖపట్నం తీసుకెళుతున్నారు నిజమే, మామీద కోపంతో తీసుకుపోతున్న మాట వాస్తవమే కానీ ఇది అక్కడ సస్టెయిన్ కాదు, అక్కడి వాతావరణంలో ఉన్న మాయిశ్చర్ వల్ల ఫార్మాలో ఉత్పత్తి అయ్యే పౌడర్లు అంతర్జాతీయ మార్కెట్లో రాణించవు అని చెబితే - ఆ .. అంతా మాకు తెలుసులేవయ్యా అని రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడారు. కానీఅతి తక్కువ కాలంలో అక్కడ ఎవరైతే ఫార్మా పరిశ్రమలు పెట్టారో వాళ్లందరూ వచ్చి - మేము కంపీట్ చేయలేకపోతున్నాం, క్వాలిటీ పౌడర్ ఉత్పత్తి చేయలేకపోతున్నాం, ఇండస్ట్రీలో ఉన్న యంత్ర సామగ్రి తుప్పు పట్టి ఇక్కడ 50 సంవత్సరాల లైఫ్ ఉంటే అక్కడ 10సంవత్సరాలకే కోల్పోవలసిన పరిస్థితి వచ్చింది, పోయి తప్పు చేశామన్నారు.

The beauty of Hyderabad is .. ఎర్రటి ఎండలో 45డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది, కాని సాయంత్రం కాగానే చల్లబడే వాతావరణం ఉంటుంది. నాకు తెలిసి ఈదేశంలో గొప్పగా, అనుకూలంగా వాతావరణం ఉన్న నగరం హైదరాబాదు నగరం మాత్రమే. ఇక్కడ నీళ్లు అందుబాటులో ఉన్నాయి, మనం పవర్ అందుబాటులో పెట్టాం, భూములు అందుబాటులో ఉన్నాయి, ఇక్కడ పటిష్టమైన రాజకీయ వ్యవస్థ ఉంది. అంతేకాదు టియస్-ఐపాస్ లాంటి ఇండస్ట్రియల్ పాలసీని ఆవిష్కరించి ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా అనేక మంది పారిశ్రామిక రంగ పెద్దలను ఆకర్షించిన నగరం హైదరాబాదు నగరం. అంతే కాదు, ఐటి రంగంలో కూడా అన్ని నగరాలను దాటేసి అత్యంత ఎక్కువ గ్రోత్ రేటుని నమోదు చేసుకున్న నగరం, ఈవెన్ బెంగుళూరు కంటె కూడా, హైదరాబాదు నగరమేనని నేను సగర్వంగా ప్రకటిస్తున్నాను. మొన్నటి వరదల తర్వాత తమిళనాడులో ఉన్న అనేక మంది పారిశ్రామికవేత్తలు హైదరాబాదు లాంటి నగరానికి రావాలని ఆలోచిస్తున్నారంటే, హైదరాబాదు మీద ఎంత గొప్ప భావన ఉందో, హైదరాబాదు ఎందుకు డెవలప్ కావడానికి ఆస్కారం ఉందో చెప్పడానికి మాత్రమే కొన్ని ఉదాహరణలు మీముందు

ఉంచాను. రాబోయే కాలంలో మనం గొప్పగా అభివృద్ధి చేసుకోవడానికి తప్పకుండా ఆస్కారం ఉంటుంది. అందుకే రూ.1,30,415కోట్ల బడ్జెటు ఈరోజు పెట్టాము కాబట్టి ఈ కోణంలో పెట్లినట్లుగా, ఈపద్ధతిలో అనుకూలంగా పెట్టిన ట్లుగా తమరు అర్థం చేసుకొని దీన్ని గమనించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, యల్ఓపి షబ్బీర్ అలీ గారు చాలా అంశాలు లేవనెత్తారు, అందులో అప్పుల అంశం ఒకటి. మంత్రిగా చేశారు కాబట్టి వారికి తెలుసు, కొత్త సభ్యులకు తెలియకపో వచ్చు. ఆర్టికల్-292, ఆర్టికల్-293 నిబంధనలకు లోబడి మాత్రమే, భారత ప్రభుత్వ అనుమతితో మాత్రమే రాష్ట్రాలు లోన్లు తీసుకుంటాయి తప్ప ఎప్పుడంటే అప్పుడు, ఎలా పడితే అలా లోన్లు తీసుకునే ఆస్కారం లేదని తమరికి తెలుసు. ఈదేశంలో తెలంగాణ కొత్త రాష్ట్రమే అయినప్పటికీ, మీరే మాచేతికి ఇచ్చినప్పటికీ, జియస్‌డిపిలో అతి తక్కువ రుణం గల రాష్ట్రాలు రెండుంటే, అందులో తక్కువ అప్పు కలిగిన మొదటి రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్ కాగా మనం రెండో స్థానంలో ఉన్నాం. జియస్‌డిపి లో మన అప్పు 16.1శాతం మాత్రమే. ఛత్తీస్‌ఘడ్ 14శాతంతో తక్కువ అప్పులున్న రాష్ట్రంగా మనం గుర్తు పెట్టుకోవాలి. భారత ప్రభుత్వం కూడా అప్పులు తీసుకుంటుంది, దానికి పెద్దగా ఆంక్షలుండవు. జియస్‌డి పిలో భారత ప్రభుత్వ రుణం 47శాతం వుందనే విషయాన్ని మాత్రం మరచిపోకూడదని మనవి చేస్తున్నాను.

అప్పు చేసి పప్పుకూడ తినొద్దు. కానీ అప్పు చేసి అభివృద్ధి చేయాలి. ఏ ప్రైవేటు రంగ సంస్థ అయినా, కంపెనీ లైనా, ప్రభుత్వాలైనా ఒక గొప్ప ఆశయాన్ని కలిగి, ఆదిశగా అడుగులు వేయాలంటే డబ్బులు లేకపోతే సాధ్యం కాదనే సత్యం గౌరవ సభ్యులందరికీ తెలుసు . అందుకే ఈరోజు కొత్త రాష్ట్రంలో అనేక వర్గాల ప్రజలకి అనేక రకాల ఆశ లుంటాయి కాబట్టి ఆ ఆశలను ఫుల్‌ఫిల్ చేయవలసిన అక్కర ఉంటుంది కాబట్టి, మన రిసోర్సెస్ ఎంత పెంచుకున్నప్పటికీ అవి సరిపోనప్పుడు తప్పకుండా అప్పులకు పోక తప్పదనే సత్యాన్ని గుర్తు పెట్టుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

గత సభలో కూడా చెప్పాను, మళ్లీ చెబుతున్నాను. గుమ్మిలో వడ్లు గుమ్మిలోనే ఉండాలి, బిడ్డలు మాత్రం దొడ్డుగా ఉండాలి .. is it possible? దయచేసి అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. గొప్ప రాష్ట్రంగా చెప్పుకునే పంజాబులో జియస్‌డిపి లో వాళ్ల అప్పు 30శాతంగా ఉంది. మనది కేవలం 16.1శాతం మాత్రమే. గోవా-30.5శాతం, యు.పి.-28.2శాతం, కేరళ-26.5శాతం, బీహార్-23.8 శాతం, అలాగే మన దేశంలోనే గొప్ప రాష్ట్రమని చెప్పుకునే గుజరాత్ జియస్‌డిపి లో 23.5శాతం అప్పు చేసిన విష యాన్ని ఈసందర్భంగా గుర్తు చేస్తున్నాను. అప్పు చేస్తు న్నారు, మొత్తం రాష్ట్రం అప్పుల కుంపటిగా మార్చబోతున్నాం, రాబోయే తరాల మీద భారం మోపబోతున్నామనే భావన సరైంది కాదని మనవి చేస్తున్నాను.

దేశ స్థాయిలో పర్ కేపిటా ఇన్‌కమ్ రూ.93వేలైతే, మన పర్ కేపిటా ఇన్‌కమ్ రూ.143000లకు పెరుగుతుందనే అంచనా ఉంది. పర్ కేపిటా ఇన్‌కమ్‌లో అప్పు శాతం చూస్తే అందులో కూడా మనం తక్కువగా ఉన్నాం. పంజాబు-36శాతం, గోవా-35శాతం, కేరళ-30శాతం, గుజరాతు-28శాతం, తెలంగాణ-19శాతం మాత్రమే.

ఛత్తీస్‌ఘడ్‌లో అతి తక్కువగా 17శాతం ఉందనే విష యాన్ని గుర్తించాలని కోరుతున్నాను. ఇదేదో మనం చెప్పు కునే సొంత కవిత్వం కాదు. Central Statistical Organisation అనే సంస్థ ఒకటి ఉంటుంది. ఇవి మనకి వాళ్లిచ్చిన లెక్కలనే విషయాన్ని మనం గుర్తించాలి. ఇవేదో ఈటల రాజేందర్ రాసుకొచ్చాడు, లేకపోతే అధికారులు రాసి చ్చారు, వాటినే సభలో చెబుతున్నారు, సభను తప్పుదారి పట్టిస్తున్నారనే భావన ఉండకూడదు. జియస్‌డిపి లెక్కించే సంస్థలున్నాయి. మేము అధికారంలో ఉన్నా, మీరు అధికా రంలో ఉన్నా వాళ్లే ఉంటారు. మీ ప్రభుత్వం ఉన్నా, బిజెపి ప్రభుత్వం ఉన్నా, రేపు వేరే ప్రభుత్వం వచ్చినా స్టాటిస్టికల్ డిపా ర్టుమెంటులో మాత్రం వాళ్లే ఉంటారు. ఇవన్నీ కూడా authentic గా, చట్టబద్ధంగా నియమించబడిన సంస్థలు ఏవైతే ఉన్నాయో అవి తేల్చి చెప్పిన లెక్కలుగానే భావించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రోత్ రేటు విషయానికి వస్తే - 2012-13లో 2.4శాతం, 13-14లో 6.4శాతం, 14-15లో 8.8శాతం ఉంటే, 15-16లో 11.7శాతానికి పెరిగింది. ఈ లెక్క ఎందుకు చెబుతున్నానంటే, మనకి గ్రోత్ రేటు బాగా ఉంది కాబట్టి, ఈ గ్రోత్ రేటున్న రాష్ట్రాలు అప్పు చేసిన సస్టె యిన్ అవడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి, మరింత అభి వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందనే విషయాన్ని, మీకు అర్థం కావడానికి మాత్రమే చెబుతున్నాను. మొన్న బడ్జెటు మీద మాట్లాడుతున్నపుడు యల్ఓపి గారు చెప్పారో లేక శాస నసభలో అక్బర్ గారు చెప్పారో తెలియదు కానీ చార్మినార్ దగ్గర పది రూపాయల వడ్డీ తీసుకుంటున్నారని చెప్పారు. అప్పు రూ.2వేలు ఇస్తారు, ఇచ్చేటప్పుడే రూ.200లు పట్టు కుంటారు. కూరగాయల మార్కెటు, చార్మినార్, పళ్ల బండ్ల వాళ్లకి జరిగే పరిణామం ఏమంటే - పొద్దున వెయ్యి రూపా యలు ఇస్తాడు, వంద అప్పుడే పట్టుకుంటాడు, సాయంత్రం కాగానే వెయ్యి రూపాయలు తిరిగి ఇవ్వాలి. అంటే పది రూపాయల వడ్డీ పడుతుంది. బ్యాంకు వడ్డీ ఒక రూపాయి ఉంటే వాళ్లు తీసుకునే వడ్డీ పది రూపాయలు. ఏ సంస్థలైతే ఆర్థిక పరిపుష్టి కలిగి ఉంటాయో, ఏ సంస్థల యొక్క ఫైనాన్షి యల్ రికార్డు గొప్పగా ఉంటుందో, గ్రోత్ బ్రహ్మాండంగా ఉంటుందో వాళ్లకి బ్యాంకులు ఇస్తారు. అప్పులు ఇవ్వడం కాదు, బ్యాంకులు వాళ్ల వెంట పడతాయి లోన్లు ఇస్తామని. అంతే కాదు తక్కువ రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్కి ఇస్తామంటారు. ఎందుకు తెలంగాణ రాష్ట్రానికి అప్పులు ఇస్తామని వస్తున్నారు? ఎందుకంటే - తెలంగాణ రాష్ట్రం గొప్ప రాష్ట్రంగా అవతరించబోతోందనే విశ్వాసం వారికి రాకపోతే బ్యాంకర్స్ మన చుట్టూ తిరుగుతారా? I proud to say that..... చైనా, సింగపూర్, నెదర్లాండ్ లాంటి దేశాలు .. మీ రాష్ట్రంలో మేము పెట్టుబడులు పెట్టడానికి సుముఖంగా ఉన్నాం, భారత ప్రభుత్వ అనుమతి పొందండని వాళ్లు అంటున్నారంటే ఈరోజు మనం ఎంత గొప్పగా ఫీల్ కావాలో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మనం ఆత్మన్యూనతా భావంతో ఉండకూడదు. ఇంకా మనం చిన్నవాళ్లమని, ఇంకా మనం దరిద్రంలో ఉన్నా మని, ఇంకా మనం పేదరికంలో ఉన్నామని అలా కన్నీళ్లు పెట్టు కుంటే అవుతుందా? win-win chances లో, యస్ మనమూ గొప్ప వాళ్లమనే భావన లేకపోతే సైకలాజికల్గా మనం ముందుకు పోయే ఆస్కారం ఉండదు. ఆ బాధలు, కన్నీళ్లు తలచుకుంటే కుమిలిపోతామే తప్ప గొప్పగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం లేదనే సత్యాన్ని దయచేసి గుర్తు పెట్టుకోమని మనవి చేస్తున్నాను.

నేను ఫస్ట్ బడ్జెటులో, సెకండ్ బడ్జెటులో సభ ద్వారా ప్రజలకు ఒక విషయాన్ని చెప్పాను. మనం కుంగిపోయే సందర్భం కాదు, మనం ఇంకా దుఃఖపడే సమయం కాదు, మనం ఎవరికన్నా తక్కువ కాదనే ఆత్మవిశ్వాసంతో కలిసికట్టుగా ముందుకు పోయే సందర్భంలో, అన్ని పక్షాలను కలుపుకొని పోతూ, రాజకీయాలను జెండాలను పక్కనబెట్టి ప్రజలకు విశ్వాసం కల్పించే సందర్భంలో మనం ఉన్నాం, దాన్ని పాడుకొల్పండని తమరి ద్వారా విజ్ఞప్తి చేశాను. ఈరోజు మనం ధైర్యంగా ఉండాలే తప్ప ఇంకా వల్లేసి ఎదుటి వాళ్ల ముందు చిన్నబోయే పరిస్థితి రాకూడదు. ఈరోజు పొద్దున ఆ ప్రాంతానికి చెందిన ఒక మాజీ మంత్రి మా ఇంటికి వచ్చారు, ఆయన మంచి మిత్రుడు కాబట్టి వచ్చారు. ఆయన ఏమన్నారంటే - మీరు రాష్ట్రంగా ఏర్పడితే వయబుల్ కాని రాష్ట్రంగా ఉంటుంది, చీకటి రాష్ట్రం అవుతుందని మేము ఆనాడు అన్నాం, మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కట్టె పట్టుకొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. అప్పుడు ఆయనకు నేను గతంలో జరిగింది గుర్తు చేశాను. అయ్యా, కిరణ్ కుమార్ రెడ్డి గారూ, చిన్న రాష్ట్రంగా ఉండ వచ్చు గాక, మా రాష్ట్రం మాకు ఇవ్వండి, మా చావు మేము చస్తాం, మా బతుకు మేము బతుకుతాం, మామీద లిప్ సింపతీ అక్కర్లేదని చెప్పాను. ఏకష్టాలైతే మీకు వస్తాయని ఆనాడు మేము చెప్పామో, ఆ కష్టాలు, కన్నీళ్లు నేడు మాకు అక్షరాలా వచ్చాయి, మీరు సుఖంగా ఉన్నారని మాట్లాడి ఆ మిత్రుడు వెళ్లిపోయాడు. ఈరోజు అది సత్యం.

2014-15కి సంబంధించిన ఖర్చుని నేను దాచేది లేదు, 62శాతం మాత్రమే ఖర్చు పెట్టబడింది. అనుమానం లేదు, ఎందుకో మీకు తెలుసు. అది పది నెలలకు మాత్రమే. 12నెలలకు గుణిస్తే ఇంకొక రూ.12కోట్లు పెరిగే ఆస్కారం ఉంది. రూ.73వేల కోట్లు మాత్రమే ఖర్చయింది. నాన్ అండ్ నాన్ ప్లాన్ కలుపుకుంటే 73శాతం ఖర్చయింది. 15-16లో ఏదైతే సవరించిన అంచనాలు పెట్టామో అవి తప్పకుండా క్రాస్ అవుతామనే విశ్వాసం మాత్రం ఉంది. ఈరోజు కాకపోయినా మరో ఆరు మాసాలకు, నాకు తెలిసి అక్టోబరు లేదా డిసెంబర్ మాసానికి audited accurate balance sheet ని సిఏజి వాళ్లు ఇస్తారు.

ఈరోజు ఎలాగైతే రూ.62కోట్లు పెట్టుకున్నామో ఇంకొక ఆరు నెలల తర్వాత మళ్లీ సవరించిన అంచనాలు పెట్టుకునే ఆస్కారం ఉంటుంది కాబట్టి , దాచేస్తే దాగేది కాదు కాబట్టి నాకు విశ్వాసం ఉంది, లక్ష కోట్ల రూపాయలు ఏదైతే సవరించిన అంచనాలుగా పెట్టుకున్నామో దానికి దరిదాపుల్లో ఉంటాం, కాంట్రా ఇంట్రెస్ట్‌తో కలిపి ఖచ్చితంగా అది క్రాస్ అవుతామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మనకి కొత్త ప్రాక్టీసు ఉండదు. అందరితోబాటు మనకుంటుంది. దేశ స్థాయిలో పెట్టుకున్న బడ్జెటులో కూడా నూటికి నూరు శాతం ఖర్చు పెట్టిన సందర్భాలుండవు. ఇది ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కాదు, వ్యక్తిగతమైంది కాదు. వ్యక్తిగతమైందైతే ఎన్ని లోన్లు కావాలన్నా దొరుకుతాయి. కానీ గవర్నమెంటుకి ఏముంటుంది? ఎస్టిమేట్స్ ఉంటాయి. చాలా మంది ప్రజలు మొన్నటి వరకు అనుకున్నారు. ఈటల రాజేందర్‌కి రూ.1.30లక్షల కోట్లు అప్పజెప్పి, బీరువాలో పెట్టి ఖర్చు పెట్టిస్తున్నారేమో కెసిఆర్ గారు అని అనుకున్నారు. కానీ ఏరోజుకు ఆరోజు వచ్చే ఆదాయాలను లెక్కలు వేసుకొని ఖర్చు పెట్టుకుంటూపోతారనే విషయం ఇప్పుడిప్పుడే ప్రజలకు కూడా అర్థమవుతోంది. ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ లాగా, వ్యక్తిగతమైన బడ్జెటులా ఉండదు. గతాన్ని తర్కించుకొని, గతాన్ని బేరీజు వేసుకొని, అసెస్ చేసుకొని బడ్జెటు రూపకల్పన చేసుకుంటాం. కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ బడ్జెట్‌తో సహా దేశంలో ఎక్కడా కూడా ఖర్చు 90శాతం దాటిన రాష్ట్రాలు లేవు. గత ప్రభుత్వాల హయాంలో 2004-14 వరకు పది సంవత్సరాలలో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ 79.52 శాతం మాత్రమే. కానీ 2015-16లో చూస్తే మనం సాధించిన ప్లాన్ ఎక్స్‌పెండిచర్ 80.33శాత. వచ్చే సంవత్సరానికి ప్లాన్ ఎక్స్‌పెండిచర్ it will cross 90%. 90% దాటుతుందని మేము ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ 73శాతం నుంచి 80.33 శాతానికి వచ్చాం కాబట్టి వచ్చే సంవత్సరానికి ఖచ్చితంగా 85 శాతం నుంచి 90 శాతానికి రీచ్ కాగలమనే భావన మాకుంది. దీన్ని అభినందించాలని, అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

అన్నం ఉడికిందో లేదో తెలుసుకోవడానికి అంతా చూడం, ఒక్క మెతుకు చాలు. నాలాంటి వాడు గతంలో మంత్రుల దగ్గరికి పోయి, జానారెడ్డి సాబ్ - ఒక కోటి రూపాయలు ఇవ్వండి, ఆర్ అండ్ బి మంత్రి దగ్గరికి పోయి ఒక రెండు కోట్లు ఇవ్వండని అడిగాను. అడగలేదా? నేనే స్వయంగా వెళ్లి అడిగాను. అయ్యా, పార్లమెంటు సభ్యులకు ఏవిధంగానైతే రెండు కోట్లు స్వేచ్ఛగా ఖర్చు పెట్టుకొనే అధికారం ఉందో, గౌరవ శాసనసభ్యులకు కూడా అదే అధికారం ఇవ్వండి అని అడిగితే, గత ప్రభుత్వం నుంచి వచ్చిన దాన్ని కొనసాగిద్దాం, కొత్తపద్ధతి లేదన్నారు. తమరికి తెలుసు, ఈ పద్ధతిని పెట్టింది ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. అప్పుడు నేను ఏమన్నానంటే - ఆయన పెట్టిన నాడు మీరు కొట్లాడారు మొత్తం కావాలని, ఆయన ఇవ్వకపోతే మీరు ఏమి ఫీల్ అయ్యారో దాన్ని అనుభవించారు.

మరి ఈనాడు దాన్ని మాకెందుకు వర్తింపజేస్తున్నారు, కనీసం మీరు మానవత్వంతో స్పందించవద్దా? అని నేను అడిగాను. కాని అదే రూ.1.50కోట్లు మంత్రి కోటా క్రింద, రూ.50లక్షలు ఎమ్మెల్యే కోటా క్రింద పెట్టారు. కానీ ఈరోజు మీరు ఒక మాట అడిగితే, ఎంత బ్రాడ్‌గా, ఎంత గొప్పగా ఈ ప్రభుత్వం ఆలోచిస్తోందో, అందరినీ సమానంగా చూడడమే గాకుండా అందరినీ కలుపుకొని పోవాలనే భావన ఏదైతే

ఉందో దాన్ని అర్థం చేసుకోండి. అన్నీ అక్కర్లేదు కానీ నిన్న మేము పెంచిన రూ.3కోట్ల ఎసిడి నిధులే సజీవ సాక్ష్యమని మనవి చేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు-నల్గొండ): అధ్యక్షా, ఈ మూడు కోట్లకు సంబంధించి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పార్టీలకు అతీతంగా, ప్రతి పక్షంలో ఉన్నా ప్రభుత్వం చేసే మంచి పనులకు మేము సపోర్టు చేస్తున్నాం. ఆనాడు సీమాంధ్ర ప్రాంత నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున అడ్డుకున్నా సరే, హైదరాబాదుతో సహా తెలంగాణ రాష్ట్రం కష్టమని తెలిసీ, సీమాంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ తుడుచిపెట్టుకొని పోతుందని తెలిసినా, మనకి రాష్ట్రాన్ని ఇచ్చింది శ్రీమతి సోనియా గాంధీ గారు. మరి మీరు ఎన్ని సార్లు ఆమెను అభినందించారు? ప్రతిసారీ గత పాల కులు, గత కాంగ్రెస్ పార్టీ అంటున్నారు. రాష్ట్రాన్ని ఇచ్చి నందుకు కాంగ్రెస్ పార్టీని గానీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారిని గానీ మీరు ఎన్నడైనా ఆ స్థాయిలో అభినందించారా?

శ్రీ నారదాసు లక్ష్మణరావు: అధ్యక్షా, పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన వెంటనే – శ్రీమతి సోనియా గాంధీ గారి పట్టుదల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని కెసిఆర్ గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. 2014లో ఇదే సభలో కెసిఆర్‌గారు ఆమెకి సభాముఖంగా కృతజ్ఞతలు కూడా చెప్పారు. దాని తర్వాత సభలో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ చరిత్రలో సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ గారి పేర్లను ప్రస్తావించకపోతే ఆ తెలంగాణ ఉద్యమ చరిత్ర సంపూర్ణం అయినట్లు కాదని చాలా గొప్పగా చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారి వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అందుకు ఆమెకు కృతజ్ఞతలు చెబుతున్నామంటూ గొప్ప సంస్కారాన్ని అనేకసార్లు కెసిఆర్ ప్రకటించినా మీరు పదే పదే భుజాలు తడుముకుంటున్నట్లుగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీగారు ఇవ్వలేదనే అనుమానం మీకేమైనా ఉందేమో! మాకు ఆ విషయంలో స్పష్టత ఉంది. సోనియా గాంధీ గారు తెలంగాణ ఇచ్చారని చెప్పండని పదేపదే ఎందుకు అడుగుతున్నారో, ఎందుకు ఆ విషయాన్ని ప్రస్తావిస్తున్నారో మాకు అర్థం కావడం లేదు.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: అధ్యక్షా, మా గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు ఏమి చెప్పారంటే – యంపీలందరూ కలిసి కృషి చేసిన విషయం చరిత్రలో అందరూ చూశారు, కానీ ప్రతిసారీ గత పాలకులు, గత ప్రభుత్వాలు ఈవిధంగా చేశారని చెబుతున్నారే కానీ తెలంగాణ సిద్ధించడానికి కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీగారేనని ఎందుకు చెప్పరని అన్నారు. గత పాలకులుగా ఆంధ్రా వాళ్లున్నారు, తెలంగాణకి అన్యాయం జరిగిందని ఇక్కడ ఉన్న తెలంగాణ కాంగ్రెస్ నాయకులంతా ఉద్యమంలో పాల్గొన్న విషయం మరచిపోకండి. ఈరోజు ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ – ఇంత రెవెన్యూ వచ్చిందని గొప్పగా చెబుతున్నారు. ఆ రెవెన్యూ అంతా ఎక్కడి నుంచి ఎలా వచ్చిందని నేను అడుగుతున్నాను.

1.40 మ. అధ్యక్షా, నీరు వచ్చినటువంటి సాగు నీటిపారుదల ప్రాజెక్టు ఏదైనా నిర్మించినట్లు చూపమనండి. లేదా నాగార్జున సాగర్, గుప్తా, అలీసాగర్, ఏవి చూసుకున్నా కాంగ్రెస్ పార్టీ వారు నిర్మించినవే. ఇక్కడ తెలంగాణలో అన్యాయం జరిగిన విషయం చెప్పండి మేము ఒప్పుకుంటాము. కానీ, ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితిలో హైదరాబాద్ రెవెన్యూ గానీ, హైదరాబాద్ హైటెక్ సిటీ గానీ, హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం గానీ, హైదరాబాద్‌లోని శ్రీ పి.వి.నర్సింహా రావు ఫ్లైఓవర్ గానీ, హైదరాబాద్ రింగు రోడ్డు గానీ ఇవన్నీ తెచ్చి ..........

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, సంక్షేమ అంశాన్ని మళ్లీ, మళ్లీ చెప్పుకోవాల్సిన అక్కర అయితే లేదు. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి తెలుసు. ముంజేతి కంకణానికి అద్దమేల. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ

ప్రభుత్వం అవునా, కాదా అనడానికి మాటలు అవసరమా? సర్టిఫికెట్స్ అవసరమా, చేతలే. ప్రజలిచ్చిన ఆశీర్వాదమే కదా అని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

2011-12లో సంక్షేమానికి తెలంగాణలోని 10జిల్లాలకు కలిపి ఖర్చు పెట్టినటువంటి నిధులు రూ.3,221కోట్లు. 2012-13లో ఖర్చు పెట్టింది రూ.4,050కోట్లు. 2013-14లో ఖర్చు పెట్టింది రూ.4,091కోట్లు. తెలంగాణ వచ్చిన తరువాత 10 నెలల కాలంలో 2014-15లో ఖర్చు పెట్టింది రూ.4,482కోట్లు. 2015-16లో ఖర్చు పెట్టింది రూ.11,892కోట్లు. రేపు ఖర్చు పెట్టబోయే దాంట్లో 2016-17 గాను రూ.16,169కోట్లు. అందులో మైనారిటీలు కావచ్చు, ఎస్సీ/ఎస్టీలు కావచ్చు, women and child welfare కి కావచ్చు, 2011-12లో ఖర్చు పెట్టిన నిధులతో పోల్చుకుంటే, 2016-17 బడ్జెట్‌లో పెట్టిన నిధులు దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ.

ఇంత మంచిగా ఇంప్లిమెంట్ చేస్తున్నప్పుడు దానిని అభినందించాలి. కానీ, తెలంగాణ ప్రభుత్వం ఒక్కటి మాత్రం భావిస్తుంది. సంక్షేమ విషయంలో ఖర్చు పెట్టడమే గొప్పగా మేము భావించడం లేదు. ఇది అభివృద్ధికి సూచికగా కూడా మేము భావించడం లేదు. అభివృద్ధి అనేది తప్పకుండా వాళ్ల కాళ్లమీద వారు నిలబడే సత్తా, ధైర్యం, జ్ఞానం, ఆర్థిక పరిపుష్టి కలిగిన రాష్ట్రం, దేశం మాత్రమే గొప్పదని చెప్పి మేము భావిస్తున్నాము. ఆనాడు శ్రీ పి.వి. నర్సింహా రావు గారి పుణ్యమా అని మానవ వనరులని, మానవ సంపదని వాడుకోని దేశం నిజంగా అభివృద్ధి చెందదని మొట్టమొదటిసారిగా భావించి దానికి ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి దాని అభివృద్ధి కోసం ప్రయత్నం జరిగింది. ఆయన స్ఫూర్తి ఏదైతే ఉందో దానిని వంద రెట్ల స్పీడుతో ముందుకు తీసుకుపోవాలనేదే తెలంగాణ ప్రభుత్వ కర్తవ్యంగా మేము భావిస్తున్నాము. దానిలో వైద్యం ఒకటిగా మేము భావిస్తున్నాము.

అందుకనే, వైద్యం విషయంలో కూడా ఆలోచిస్తున్నాము. ఇక్కడ మళ్లీ, మళ్లీ మీరు, మేము మాట్లాడుకునే విషయం వద్దు. ఈరోజు గౌరవ సభ్యులందరు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులను పర్యటించి రండి. మళ్లీ నాలుగు నెలల తరువాత ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులు పర్యటించి రండి అని నేను మనవి చేస్తున్నాను. అప్పుడు ఈ ప్రభుత్వం మంచిగా చేస్తుందా, లేదా అనేది చెప్పండని మేము కోరుతున్నాము. మంచిగా ఉంటే మీరు ఆశీర్వదించండి, మీరు మోరల్‌గా సపోర్టు చేయండి. మంచిగా ఉంటే, ప్రభుత్వం మంచిగా చేస్తుందని ప్రజల్లో చెప్పగలిగితే ప్రజలు మెచ్చుకునే ఆస్కారం ఉంటుంది. కాబట్టి, దయచేసి మీరు కేవలం విమర్శ కోసం మాత్రం కాకుండా ఈ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో, ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో మీరు ఎలా అయితే భాగస్వాములు అయ్యారో, బాధ్యత తీసుకున్నారో రాష్ట్ర అభివృద్ధిలో కూడా మీ భాగస్వామ్యం కావాలి. మీ అనుభవాలు మాకు గుణపాఠాలు కావాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మేము తెలంగాణ ప్రాణ ప్రదాయిని వ్యవసాయం అని భావిస్తున్నాము. వ్యవసాయాన్ని మీరు పట్టించుకుంటలేరు. ఋణాలు ఒకేసారి మాఫీ చేయాలని అంటున్నారు. ఒకేసారి ఇవ్వాలనే సంకల్పం మాకు కూడా ఉంది. కానీ, how it is possible? మన సాధ్యాసాధ్యాలు కూడా తెలుసుకోవాల్సిన అక్కర ఉన్నది. 2013-14లో తెలంగాణ పది జిల్లాలలో ఖర్చు పెట్టింది రూ.1,135కోట్లు. ఈ లెక్కలన్నీ గౌరవ సభ్యులను ఒకసారి క్రాస్ చెక్ చేసుకోమని తెలియజేస్తున్నాను. 2014-15లో రైతు ఋణాల మాఫీతో కలిపి రూ.5,216కోట్లు, 2015-16లో రూ.5,901కోట్లు, 2016-17కి రూ.6,401కోట్లు.

వాస్తవంగా నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి 2వ రోజు బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేశాం. బ్యాంకర్లతో ప్రభుత్వం అనేది ప్రైవేటు కంపెనీల అటువంటిది కాదు. ఒకసారి మాటంటే, మాటకు కట్టుబడి ఉంటుంది. దయచేసి అర్థం చేసుకొని, మీరు కొత్త రాష్ట్రానికి సహకారం అందించడని అడిగాము. ప్రభుత్వ పరంగా తీసుకున్న

నిర్ణయానికి మద్దతివ్వమని చెప్పి, రూ.17వేల కోట్లు జమ చేసుకొని, రైతాంగానికి పాత పద్ధతిలో ఋణాలిచ్చి, వారిని ఋణ విముక్తి చేయండని బ్యాంకర్లని కోరాము. ఈ విషయాన్ని నాలుగైదు సమావేశాల్లో బ్యాంకర్లను కోరడం జరిగింది. కానీ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ పద్ధతికి అంగీకరించకపోతే చివరికి అనివార్యంగా ప్రతీ సంవత్సరం ¼ చొప్పున ఋణ మాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నాము. అది ఇప్పటికే రెండుసార్లు చెల్లించడం జరిగింది. మూడవ వాయిదా పంటకన్న ముందుగా ఇవ్వబోతున్నాము. నాకు తెలిసి 50శాతం ఋణాలు చెల్లించిన తరువాత 100శాతం లోన్ ఇస్తామని అన్నారు. కాబట్టి, దానిలో మనం బయట పడ్డాం. ఇవ్వాళ రైతుల విషయంలో ఎట్టి పరిస్థితిలో కూడా రైతాంగానికి ఇబ్బంది కలుగదు. నాలుగవ వాయిదా కూడా in time లో చెల్లిస్తాము. రైతులకి ఎరువులు, విత్తనాలు దొరకడం లేదు. రైతులు ఎరువులు, విత్తనాల కోసం చెప్పులు పెట్టి లైను కట్టేటువంటి దౌర్భాగ్య పరిస్థితి రానివ్వమని తెలియజేస్తున్నాను. వ్యవసాయం కోసం ఎట్టిపరిస్థితిలో కూడా వెనుకంజ వేసేది లేదు. వ్యవసాయం మీదనే దాదాపు రూ.5వేల కోట్లు విద్యుత్తు సబ్సిడీ ఇస్తున్నాము. అట్లనే ఏవైతే రూ.25వేల కోట్లు ఖర్చు పెడుతున్నామో, అది కూడా వ్యవసాయం కోసమే. ఈరోజు ఒకేసారి రిజల్టు రాకపోవచ్చు. తప్పకుండా నాలుగైదు సంవత్సరాల కాలంలో కనీసం ఒక 50, 60 శాతమైనా రియలైజేషన్ అయి, ప్రజలు అనుభవంలోకి వస్తారన్న విశ్వాసం ఉంది. తప్పకుండా వ్యవసాయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం కమిట్మెంట్తో ఉందని తెలియజేస్తున్నాను.

గోదాముల విషయంలో యాభై ఏండ్ల కాలంలో నాలుగు లక్షలుంటే, ఈరోజు 15 లక్షల కెపాసిటితో గోదాముల నిర్మాణం చేస్తున్నాము. అట్లనే వడ్డీలేని ఋణాల విషయంలో, గ్రీన్ హౌజ్ విషయంలో, డ్రిప్పింగ్ విషయంలో వందకు వంద శాతం మొట్టమొదటి సారిగా సబ్సిడీ ఇచ్చిన రాష్ట్రం ఏదంటే, అది తెలంగాణ రాష్ట్రం అని చెప్పుకోవచ్చు.

పరిశ్రమల విషయంలో కూడా చూస్తే, 2013-14లో తెలంగాణ పది జిల్లాలలో ఖర్చు పెట్టింది రూ.2,094కోట్లు. 2014-15లో రూ.681కోట్లు, ఎంత తేడా ఉందో చూడండి. 2015-16లో రూ.689కోట్లు, 2016-17కి రూ.967కోట్లు. అలా పరిశ్రమలను కూడా ఈరోజు మరిచిపోలేదు.

హడ్కో ఋణాల గురించి అడిగారు. ప్రభుత్వం ఎంత తెచ్చింది. వారు ఎంత ఇచ్చారని అడిగారు. రూ.10వేల కోట్లకు గాను మిషన్ భగీరథ కొరకు యంఒయు చేసుకున్నాము. అదేవిధంగా నాబార్డ్ నుండి మిషన్ భగీరథ కొరకు రూ.1976.80కోట్లు. హడ్కో ద్వారా తీసుకున్న ఋణాలను 12సంవత్సరాల వాయిదా పెట్టుకొని, మూడు సంవత్సరాల నుండి వాయిదా పద్ధతులు చెల్లించడం జరుగుతుంది. హౌసింగ్ విషయంలో కూడా రూ.3,344.76కోట్లకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చి నిధులు ఇప్పటికే డ్రా కూడా చేసుకున్నాము. అదేవిధంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్‌లు కూడా కొంత లోన్ ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. ఈరోజు బడ్జెట్‌తో సంబంధం లేకుండా మిషన్ భగీరథకి, హౌసింగ్‌కి పూర్తి స్థాయిలో నిధులు సమకూర్చుకునేటువంటి ఆస్కారం ఉంది. 2.60లక్షల ఇండ్లని ఈ సంవత్సరం, సంవత్సరంన్నర కాలంలో తప్పకుండా పూర్తి చేసుకొని ప్రజల మన్ననలను పొందడమే కాకుండా రాని వాళ్లకు కూడా తెలంగాణ ప్రభుత్వంలో మాకు ఇళ్లు వస్తుందనే విశ్వాసం కల్పిస్తామని, తప్పకుండా ఆ పేదలకు ఇండ్లు కట్టిస్తుందని చెప్పి తెలియజేస్తున్నాను.

మాకు మేము సర్టిఫికెట్స్ ఇచ్చుకోవడమే కాదు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు మొన్న జన్ ధన్ ప్రోగ్రాంని వారు ప్రవేశపెట్టినప్పుడు ఆధార్‌తో అనుసంధానం చేసి అత్యధికంగా అకౌంట్లు ఓపెన్ చేసిన రాష్ట్రం కొత్తదే అయినా తెలంగాణ రాష్ట్రం అని చెప్పారని మనవి చేస్తున్నాను.

టిఎస్ఐపాస్ ఈరోజు world best policy గా మన్ననలని పొందుతుంది. Most promising state అని సిఎన్‌బిసి అవార్డు ఇచ్చింది. Best Infrastructure Award,

India Today ఇచ్చింది. మిషన్ భగీరథకు హడ్కో వారు అవార్డు ఇచ్చారు. మిషన్ కాకతీయను Water man of India, Sri Rajendra Singh ఎలా పొగిడారో చూశారు. కొత్త రాష్ట్రం అనుభవం లేకపోయినా ఇప్పుడిప్పుడే పునాదులు వేసుకుంటున్నా ఈ అవార్డులు అడుక్కుంటే వచ్చేవి కాదు. వారు ఈ దేశంలో వారి, వారి ప్యారామీటర్ల ఆధారంగా బేరీజు వేసుకొని, తర్కించుకొని ఇచ్చే అవార్డులు.

ఇంతమంది పెద్దలు, ఇంతమంది సంస్థలు, రక, రకాల పత్రికలు మనల్ని గుర్తిస్తా ఉంటే, మీరు మాత్రం ఇంకా పదే, పదే రంధ్రాన్వేషణ చేసి మనకు మనంగా కించపరుచుకునే విధంగానే గానీ, చిన్నగా చూసుకునే పద్ధతి కావద్దని మీరు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దే దాంట్లో భాగస్వాములము అవుతామని గర్వంగా ప్రకటించుకోమని చెప్పి సభ్యులను కోరుతున్నాను.

మీరు పెద్దలు, బాగా అవగాహన ఉన్న వారు. దాదాపుగా రెండు సంవత్సరాలు గడిచిపోతుంది. ఇంక మూడు సంవత్సరాలు ఉన్నది. ప్రభుత్వ పక్షాన ఇక్కడ రికార్డులో ఉంచి పోతున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో మొట్టమొదటి రాష్ట్రంగా తీసుకువస్తామని విశ్వాసం కలిగించడంలో మా ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పని చేస్తుంది. కన్విక్షన్‌తో పని చేస్తుందని నేను మనవి చేస్తున్నాను. మాకు అవార్డులతో, ఎన్నికల ఫలితాలతో పొంగిపోము. మరింత బాధ్యత పెరిగినట్లుగా మేము భావిస్తున్నాము. ఎదిగితే ఒదిగి ఉండాలన్న పాలసీని అడాప్ట్ చేసుకున్నాము తప్ప, మరోటి కాదు. 14 ఏండ్ల కాలంలో ప్రజల కళ్లల్లో కదలాడిన బిడ్డలం మేము. వాళ్ల కాళ్లల్లో మెదిలిన బిడ్డలం మేము. ఆనాడు ఇందిరా పార్కు దగ్గర తెలంగాణ వ్యాప్తంగా అనేక వర్గాల ప్రజలు ఉద్యమాలు చేసిన నాడు వారి గొంతుకలో గొంతుకయ్యాం. వారి సమస్యల్ని ప్రస్తావించాం. మళ్లీ ఆ సమస్యల ప్రస్తావన కోసం, మళ్లీ సంఘాలు ఉద్యమించే పరిస్థితి రావద్దని ఆ సమస్యల్ని అర్థం చేసుకున్న వాళ్లుగా, ఆ సమస్యల్ని పరిష్కారం చేయాలని తనివితీరా కోరుకుంటున్నాము.

అది అంగన్ వాడి సమస్య కావచ్చు, అది నిరుద్యోగ సమస్య కావచ్చు. అది వ్యవసాయ సమస్య కావచ్చు, అది ఏఎన్ఎంల సమస్య కావచ్చు. అది ఉద్యోగుల సమస్య కావచ్చు. ఏ సమస్య అయినా ఆనాడు 14 ఏళ్లుగా వారితో కలిసిమెలిసి కొనసాగిన వారిమి కాబట్టి, ఆ ప్రజల విశ్వాసంతో, ఆ ప్రజలకు మళ్లీ చేరువై వాళ్ల ప్రభుత్వంగా గర్వపడే పద్ధతి లోపల మా పని విధానం ఉంటుంది. మచ్చ తేము, ఎక్కడా కూడా పైరవీలకి ఆస్కారం లేదు. ప్రజలు మెచ్చే, నచ్చే పద్ధతిలో మా పరిపాలన ఉంటుంది. ఈ పరిపాలన ప్రజా సంక్షేమం కోసం, ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం ఖచ్చితంగా మేము పని చేస్తాము. మాకు అండగా ఉండాలని అన్ని పక్షాలను కోరుతూ, ఈ అప్రాప్రియేషన్ బిల్లుని యునానిమస్‌గా ఆమోదించాల్సిందిగా తమరి ద్వారా సభా సభ్యులకి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : గతంలో బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పుడు కూడా నేను ఆర్థిక శాఖ మంత్రి గారికి రెక్వెస్ట్ చేశాను. గల్ఫ్ దేశాలకు వెళ్లేటువంటి గల్ఫ్ బాధితులను కాపాడుతామని చెప్పారు. ఈరోజు వ్యవసాయం సరిగ్గా లేనందువల్ల ప్రతిరోజూ తెలంగాణ రాష్ట్రం నుండి ఐదు వందల నుండి వెయ్యిమంది గల్ఫ్ దేశాలకు పోతున్నారు. శిక్షణలు లేక అక్కడ రక, రకాల ఇబ్బందుల పాలవుతున్నారు. కాబట్టి, ఇక్కడ గతంలో2012-13లో, 2013-14లో దాదాపు రూ.3కోట్ల బడ్జెట్ ఉండింది. న్యాక్ సెంటర్‌కి ప్రతి కన్‌స్ట్రక్షన్ వర్క్‌లో 0.5శాతం ఇచ్చి, వాటి ద్వారా తెలంగాణ పిల్లలకి శిక్షణను ఇచ్చి అక్కడికి పంపే వారిమి. దాంతో వారి భవిష్యత్తులు బాగుండేటివి. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్థిక శాఖా మాత్యులకి గత సంవత్సరం చెప్పాను. మొన్న కూడా చెప్పాను. మంత్రి గారు కూడా చేస్తామని అన్నారు. కానీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. వారిని రక్షించేందుకు వారికి short term trainings పెట్టి, అక్కడ ఒకవేళ ఏమైనా ఇబ్బందులంటే ఇక్కడ నుండి persuasion చేసేందుకు లేదు. ఆ డిపార్టుమెంట్ అబాలిష్‌చేశారు. దాని హెడ్ ఆఫ్ అకౌంటు కూడా అబాలిష్

చేశారు. ఈ విషయం ఆలోచన చేసి సమాధానమిస్తారని ఆశిస్తున్నాను. నాకు పూర్తిగా సమాధానాలు రాలేదు. ఇప్పుడు మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గల్ఫ్ బాధితుల విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సానుకూలంగా ఉన్నారు. ఈ విషయంలో సమగ్రమైన పాలసీ తేవాలని అనుకుంటున్నాము. ప్లంబర్స్‌కి గానీ, డ్రైవర్లకు గానీ, భవనాల నిర్మాణంలో పని చేసేటువంటి కార్మికులకి గానీ శిక్షణను ఇప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. బడ్జెట్‌లో లేకపోయినప్పటికీ, కొంత అలోకేట్ చేసుకొని ఆ సమస్యను అధిగమించే ప్రయత్నం తప్పకుండా చేస్తాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: మీకు ఎంతైతే తెలంగాణ అభివృద్ధి మీద ఇంట్రెస్ట్ ఉందో, తెలంగాణ ఇచ్చిన పార్టీగా మాకు అంతకంటే వంద రేట్లు తెలంగాణ బిడ్డలుగా ఉంది. మీరు అన్ని జాగ్రత్తలు తీసుకోండి. సద్విమర్శలు కూడా మీరు ఇంకొక రకంగా చేయడం. మాకేదో ఇష్టం లేనట్లుగా రంధ్రాన్వేషణ చేస్తున్నట్లనేది లేదు. రైతులను ఆదుకోవడానికి రూ.500కోట్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ బడ్జెట్‌లో పెట్టలేదు. Fiscal Responsibility Budgetary Management (FRBM) 3.5శాతం మనకు ఎప్పటిలోగా వస్తుంది? రూ.25వేల కోట్లు మిషన్ భగీరథకి పెడుతున్నారు. అందులో బడ్జెటరీ ఆడిట్ ఆబ్జెక్షన్స్ ఏమైనా ఉంటాయనేది చూసి చేయాలని కోరుతున్నాను. భద్రాచలం విషయం కూడా చెప్పలేదు. ఒకసారి మేము రెయిజ్ చేశామంటే, పాజిటివ్ రిప్లై ఉంటుందని ఆశిస్తాము. గుడ్డకాల్చి వేసేటువంటి బాపతి మేము కాదు. మేమంతా దేశాన్ని పరిపాలించిన వాళ్లం. స్వాతంత్ర్యం తెచ్చిన వాళ్లం, తెలంగాణ ఇచ్చిన వాళ్లం. బరాబర్‌గా ఆ దిశలోనే కలిసి అడుగులు వేస్తాము. చెక్స్ అండ్ బ్యాలెన్స్‌లో ప్రజల పక్షాన ఉంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మంచికి మేము సలహాలు ఇస్తామని మీరు ఆలోచించండి.

శ్రీ కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి : అధ్యక్షా, మంత్రులంతా ఉద్యమాలు చేసిన వారే కాబట్టి పదవుల్లో ఉన్నారు. ప్రజల విషయంలో కమిట్ ఉందన్న విషయం వారి బడ్జెట్ ద్వారా అర్థం అవుతుంది. మీరు పెట్టిన బడ్జెట్ ఇంప్లిమెంట్ చేయగలిగితే మేమంతా సంతోషిస్తాము. కానీ, ఎన్నికల సందర్భంలో చెప్పిన హామీలు ఏమీ కూడా పూర్తిగా ఇంప్లిమెంటేషన్ లేదు.

చిన్న ఉదాహరణ, అందరికీ రెండు పడకల గదుల నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ విషయాన్ని చాలా ఎక్కువగా ప్రచారం చేసుకున్నారు. 2,65,000 ఇండ్లకు మాత్రమే చెబుతున్నారు.

2.00 మ. అధ్యక్షా, ఎన్నికల సందర్భంగా మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు అనేకం ఉన్నాయి. వాటిలో అతి ముఖ్యమైనది డబుల్ బెడ్ రూం ఇళ్లు. ఎంతో విస్తృతంగా మీరు ప్రచారం చేసుకున్నారు. ప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో ఉన్నారు. 2,65,000 ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. దయచేసి వాటిని అమలు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. యాదవ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అని ప్రస్తావించడం జరుగుతున్నది. ఇక్కడ కూర్చున్న సభ్యులంతా తెలంగాణ బిడ్డలే. అయితే ఆ నాటి ప్రభుత్వాల కాలంలో వారు తెలంగాణకు అనుకూలంగా లేకుండిరి. కాబట్టి అటువంటి వారిని విమర్శిస్తున్న సందర్భం తప్ప, దానికి ప్రత్యేకంగా వ్యక్తిగతంగా తీసుకోవలసిన అవసరం లేదు.

రెండవది FRBM గురించి చిన్న క్లారిఫికేషన్ చెప్పదలచుకున్నాను. FRBM నియమాలకు వ్యతిరేకంగా ఏ ప్రభుత్వం కూడా లోన్ తీసుకోలేదు. అలా ఇవ్వడానికి వీలే లేదు. ఏ రాష్ట్రం అయినా FRBM Rulesకి లోబడే రుణాలు తీసుకుంటారు. అదే విధంగా తిరిగి చెల్లిస్తారు.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు–హైదరాబాద్): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న దాదాపు 58 లక్షల మంది దళితులు ఎంతో ఆశగా ఉన్నారు. SC,ST Sub-Plan క్రింద నిధులు కేటాయిస్తున్నారు. చాలా సంతోషం.

అందులో సగమే విడుదల చేస్తున్నారు. ఆ సగం కూడా పూర్తిగా ఖర్చు పెట్టడం లేదు. మీ ద్వారా మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే Sub-Plan క్రింద మనం ఒక చట్టం చేసాము. మాకు కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేసి, పథకాలు అమలు చేయవలసి ఉంది. కనీసం వచ్చే సంవత్సరం అన్నా పూర్తి స్థాయిలో డబ్బు ఖర్చు చేసి, వారి అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని నేను ఆశిస్తున్నాను. Thank you Sir.

శ్రీ ఎం. రంగారెడ్డి (శాసనసభ నియోజక వర్గం) : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు అంటే నాకు చాలా గౌరవం ఉంది. కాని ఇది వారు మనసుపెట్టి చేసిన బడ్జెటు కాదు. వారు మనసు నొచ్చుకుని పెట్టి ఉంటారు. రెండుకోట్ల జనాభా ఉన్న బిసి లకు నామ మాత్రంగా నిధులు కేటాయించారు.

ఎస్సీలు అరవై లక్షల మంది ఉన్నారు. కాని వారికి ప్రాముఖ్యతే లేకుండా పోయింది. ఎస్టీలు నలబై లక్షల వరకు ఉన్నారు. వారి గురించి ఎక్కడా చెప్పలేదు. మైనారిటీలు కూడా నలబై లక్షల మంది ఉన్నారు. మీరు ఇరిగేషన్‌కు చాలా పెద్ద మొత్తాలు కేటాయిస్తున్నారు. ఆ వివరాల్లోకి నేను పోవడం లేదు. గౌరవ మంత్రిగారు ఈ అంశాలపై దృష్టి పెడితే బాగుంటుందని కోరుకుంటున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, నా దగ్గర వంద పేజీల సమాధానం సిద్ధంగా ఉంది. కాని సమయం లేదు. సుధాకరన్న భద్రాచలం దేవాలయానికి డబ్బులు ఇవ్వాలని అడిగారు. అది కమిటెడ్. ఎటువంటి అనుమానం లేదు. రెండవ మాట.. దేశాన్ని పాలించిన వాళ్లు మీరే, ఈ రాష్ట్రాన్ని నలబై ఏళ్లు పాలించిన వాళ్లు మీరే. అపారమైన అనుభవం మీకు ఉంది. మేము కొత్తవాళ్లం. ఉద్యమం నుండి వచ్చాము. మాకు కొంచెం మంచి నేర్పే ప్రయత్నం చెయ్యండి. అలాగే మేము మంచి చేసినప్పుడు కూడా మమ్మల్ని అభినందించే ప్రయత్నం కూడా చెయ్యండి. గతములో ఉన్న మంచి మాత్రమే మాకు రావాలని, చెడు మాత్రం మా దరికి రావద్దని కోరుకుంటున్నాము. హంస నీళ్లను, పాలను వేరు చేస్తుంది. ఉద్యమ కారులనుండి వచ్చాము కాబట్టి మాకు ఆ లక్షణం ఉంది. మేము ప్రజల పక్షాన్నే ఉంటాము. ప్రజా ధర్మమే మా అజెండా. తప్పకుండా దానిని ఆచరించే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మనకు రూ.82,000 కోట్ల అప్పులు మిగిల్చి వెళ్లారు. ఏప్రిల్, మే నెలల్లో డబ్బు ఎక్కువగా అప్పు తెచ్చి, ఖర్చు పెట్టి, ఆ అప్పులలో మనకు వాటా ఇచ్చి వెళ్లారే తప్ప, నిల్వ ఇవ్వలేదు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతుందని మనవి చేస్తున్నాను. రాష్ట్రం కొరకు ఆ రోజుల్లో మేము ఎంత పోరాడామో అందరికీ తెలుసు. కొన్ని విషయాలు బయటకు చెప్పుకోలేము. ఎవరు అన్యాయం చేసారో, ఎవరు ధర్మంగా పోరాడారో ప్రజలకు తెలుసు. మా అక్కసు ఉంటే వాళ్ల మీద ఉంటుంది తప్ప, ఇంకెవరి మీదా కాదు. కలిసికట్టుగా పోరాడితేనే మనం రాష్ట్రాన్ని సాధించుకున్నాము. అలాగే కలిసికట్టుగా ద్రవ్య బిల్లును ఆమోదించుకోవాలి. కలిసికట్టుగా తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నాను.

SC,ST Sub-Plan మాదిరిగానే, BCలకు కూడా Sub-Plan పెట్టుకునే ఆలోచన చేసుకుందాం. తెలంగాణలో 85 శాతం అణగారిన వర్గాలు ఉన్నారు కాబట్టి, వారిని విస్మరించినటువంటి ప్రభుత్వం అసలు ప్రభుత్వమే కాదు కాబట్టి, వాళ్లు అభివృద్ధి చెందకుండా బంగారు తెలంగాణ సాధ్యం కాదు కాబట్టి, నూటికి నూరు శాతం SC,ST,BC మరియు మైనారిటీల ఆశలు, అవసరాల దిశగా మా ఆలోచనలు సాగుతూ, మా ప్రణాళికలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం అణగారిన ప్రజలకు అండగా నిలుస్తుందని చెప్పడానికి నిదర్శనం first time SC,ST,BCలకు రిజర్వేషన్ కల్పించిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. గతంలో ఎప్పుడన్నా మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు ఉన్నాయా? ఆ ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది. మహిళలకు మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు మా ప్రభుత్వం మొట్టమొదటిసారిగా కల్పించింది. తెలంగాణ ప్రభుత్వం చేతలకు, ఆచరణకు ప్రాధాన్యత నిస్తుంది.

మానవీయ కోణంలో మా ఆలోచనలు ఉంటాయి. ప్రతిపక్ష సభ్యులు ఇన్ని సంవత్సరాలు వారు పరిపాలించినా తమకు ఎందుకు ఈ ఆలోచనలు రాలేదో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. SC,ST Sub-Plan క్రింద ఖర్చు పెట్టిన వివరాలు గౌరవ సభ్యులు కోరితే ఇవ్వడానికి సిద్ధం. నాన్ ప్లాన్‌లో నిధులు మొత్తం ఖర్చయినాయి. ప్లాన్‌లో మాత్రం కొంత కాకపోయి ఉండవచ్చు. అలా ఉంటే, మేము ఇన్ని స్కీములు పెట్టేవాళ్లం కాదు కదా.

ఈ ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

**L.A.BILL NO. 7 of 2016**

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move that:

"That the Telangana Appropriation (Vote on Account) (No.1) Bill, 2016 (L.A. Bill No.7 of 2016)" be taken into consideration.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation (Vote on Account) (No.1) Bill, 2016 (L.A. Bill No.7 of 2016)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 & 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 & 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.7 of 2016.

(PAUSE)

The motion is carried and the Clauses 2 & 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.7 of 2016.

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation (Vote on Account) (No.1) Bill, 2016 (L.A. Bill No.7 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Appropriation (Vote on Account) (No.1) Bill, 2016 (L.A. Bill No.7 of 2016)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A.BILL NO. 8 of 2016**

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move that:

"That the Telangana Appropriation (Vote on Account) (No.2) Bill, 2016 (L.A. Bill No.8 of 2016)" be taken into consideration.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation (Vote on Account) (No.2) Bill, 2016 (L.A. Bill No.8 of 2016)" be taken into consideration.

(PAUSE)

The motion is carried and the Bill is considered.

**Clauses 2 & 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 & 3, Schedule, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.8 of 2016.

(PAUSE)

The motion is carried and the Clauses 2 & 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the L.A.Bill No.8 of 2016.

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation (Vote on Account) (No.2) Bill, 2016 (L.A. Bill No.8 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Appropriation (Vote on Account) (No.2) Bill, 2016 (L.A. Bill No.8 of 2016)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow i.e. 31st March, 2016 at 11.00 a.m.

(Then the House adjourned at 2.12 p.m. to meet again on 31.03.2016 at 11.00 a.m.)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**